# ప్రజా తపన
prajathapana.com

News that matters




సుఖమయం, శుభదాయకం, అయిన లోకం సామాజిక ప్రగతి, వేడి మంచు, నల్లని వెలుగుల్లా అసంబద్ధమైనవే. అనర్థాలను సృష్టించని భౌతిక అభివృద్ధి ఉండదు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 29 శుక్రవారం 10 మార్చి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# నాయకుల జట్టు

**ప్రజా తపన ,హ్యదరాబాద్:**




భారత్,ఆస్ట్రేలియా నాల్గో టెస్టుకు భారత ప్రధాని నరేంద్రమోడీ, ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్ హాజరయ్యారు. గుజరాత్ లోని నరేంద్ర మోడీ స్టేడియానికి విచ్చేసిన ఇద్దరు ప్రధానులకు అభిమానులు, గుజరాత్ క్రికెట్ అసోసియేషన్ అధికారులు, బీసీసీఐ అధికారులు ఘన స్వాగతం పలికారు. టాస్ గెలిచిన అనంతరం స్టేడియంలో జాతీయ గీతం ప్రారంభం కాగానే ఇరు దేశాల నేతలు ఆటగాళ్లతో కరచాలనం చేసి పరిచయం చేసుకున్నారు. ప్రధాని మోడీని ఆటగాళ్లకు కెప్టెన్ రోహిత్ శర్మ పరిచయం చేశారు. తర్వాత ప్రధాని మోడీ, అల్బనీస్ తమ జట్టు కెప్టెన్లు రోహిత్ శర్మ, స్టీవ్ స్మిత్ లకు టెస్టు క్యాప్ లను అందజేశారు. భారత్- ఆస్ట్రేలియా జట్ల మధ్య నాలుగో టెస్టు మ్యాచ్ ప్రారంభానికి ముందు ఇద్దరు ప్రధానులు గోల్ఫ్ కారులో భారీ క్రీడా మైదానాన్ని పరిశీలించారు. స్టేడియంలో తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదం చేశారు. అంతకుముందు

(మిగతా 2లో)



## పావురం కాలికి చిప్...

**ప్రజాతపన ,భువనేశ్వర్:**

ఒడిశా తీరంలో స్పై పావురం..కాళ్లకు కెమెరా, మైక్రోచిప్‌తో తీరంలో పావురం చక్కర్లు..ప్రేమకు చిహ్నాలైన ఈ పావురాళ్లతో దేశానికి ముప్పు పొంచి ఉందా..? డ్రాగన్ కంట్రీ ఏమైనా వ్యూహ రచన చేస్తోందా..? వీటి వెనుక ఉగ్ర కుట్ర దాగుందా..? ఇవి గూఢాచారి పావురమా..? ఈ పిజియోన్స్ వెనుక మిస్టరీ ఏంటి..?కాలుకు మైక్రోచిప్ కట్టి ఉన్న ఓ పావురాన్ని మత్స్యకారులు కనుగొన్నారు. పావురం రెక్కపై కోడ్ నంబర్‌తో ఒక మెసేజ్ ఉన్న ఈ పావురం తీరు అనుమానం రేకెత్తిస్తోంది..వెంటనే మత్స్యకారులు పోలీసులకు సమాచారం అందించారు.. ఇది చైనా నుంచి వచ్చిన పావురమని భావిస్తున్నారు.అసలే సరిహద్దులో చైనా కుట్రలు పన్నుతున్న వేళ.. ఇవి ఏ దేశపు పావురాలు? ఈ విదేశీ పావురాలకు ఇక్కడేం పని..కాలి కెమెరాలతో ఇక్కడేం చేస్తున్నాయి..ఇవేమైనా గూఢాచారి పావురాళ్లా..?ఏంటీ లెక్క అని ఆరా తీస్తున్నారు పోలీసులు.వీటి వెనుక కుట్ర ఏమైనా ఉందా అన్న కోణంలో విచారణ జరుపుతున్నారు.

## చైనా, పాక్‌ల నుంచి భారత్ భద్రతకు ముప్పు

**అమెరికన్ ఇంటెలిజెన్స్ హెచ్చరిక**

**ప్రజాతపన :న్యూఢిల్లీ:**



పాకిస్థాన్, చైనాలతో భారత దేశ సంబంధాల్లో ఇబ్బందులు కొనసాగే అవకాశం ఉందని అమెరికన్ నేషనల్ ఇంటెలిజెన్స్ అంచనా వేసింది. 2020లో గాల్వన్ లో జరిగిన ఘర్షణ పరిస్థితులు కొనసాగుతాయని, పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలు కశ్మీరులో హింసాత్మక చర్యలకు పాల్పడితే, పాక్‌పై భారత దేశం ప్రతీకార చర్యలకు దిగే అవకాశం ఉందని అంచనా వేసింది. వార్షిక ముప్పు అంచనా నివేదికలో అమెరికన్ నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ ఈ వివరాలను వెల్లడించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్థాన్ చైనా భారత దేశం మధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉందని, అటువంటి పరిస్థితుల్లో అమెరికా తక్షణమే దృష్టి సారించవలసిన అవసరం ఏర్పడవచ్చునని ఈ



## తీహార్ జైలుకు ఈడీ అధికారులు

**ప్రజాతపన :న్యూఢిల్లీ:**

లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. ఇప్పటికే పలు మార్లు విచారణ చేపట్టిన అధికారులు మరోసారి ప్రశ్నలు సంధించనున్నారు. జైల్లోనే సిసోడియాను ప్రశ్నించేందుకు ఈడీ అధికారులు అక్కడికి చేరుకున్నారు. మార్చి 7వ తేదీన దాదాపు 6 గంటల పాటు విచారించిన అధికారులు...స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. ఇంకొన్ని రోజుల పాటు ఈ విచారణ కొనసాగుతుందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే ఇవాళ మళ్లీ విచారణకు వెళ్లారు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఫిబ్రవరి 26న సిసోడియాను అరెస్ట్ చేసింది అఃఎ. ఈ నెల 20 వరకూ కస్టడీలోనే ఉండనున్నారు. సిసోడియా అవినీతికి పాల్పడ్డారని తేల్చి చెబుతోంది

(మిగతా 2లో)

## ఆఫ్ఘన్ కు భారీగా భారత్ గోధుములు



**ప్రజాతపన :న్యూఢిల్లీ:**

కరవుతో విలవిల్లాడుతున్న అఫ్గానిస్థాన్‌కు 20,000 మెట్రిక్ టన్నుల గోధుమలు సాయంగా పంపిస్తామని భారత్ ప్రకటించింది. ఇరాన్‌లోని చాబహార్ నౌకాశ్రయం ద్వారా వీటిని పంపిస్తామని వెల్లడించింది. అఫ్గాన్‌పై భారత్-ఆసియా మధ్య దేశాల కమిటీ సమావేశంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.యూఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్‌లో భాగంగా యుద్ధ కల్లోలిత అఫ్గాన్‌కు సాయంగా గోధుమలు పంపిస్తున్నామని భారత్ తెలిపింది. 2021, ఆగస్టులో ఆ దేశాన్ని తాలిబాన్లు స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. అప్పట్నుంచి ఆహార సంక్షోభంలో కూరుకుపోయిన పఠాన్లకు 50000 మెట్రిక్ టన్నుల గోధుమలను పంపిస్తామని కేంద్రం వెల్లడించింది.ఇందులో భాగంగా తాజా దఫా 20వేల టన్నులు పంపిస్తామని పేర్కొంది. గతంలో కొన్ని గోధుమలను పాకిస్థాన్ రహదారి మార్గంలో పంపించారు. కొన్ని నెలల పాటు చర్చించిన తర్వాత తమ దేశం నుంచి తిండి గింజలను పంపించేందుకు దాయాది అంగీకరించడం గమనార్హం.'అఫ్గాన్‌లోని ఆహార సంక్షోభాన్ని ఆసియా దేశాలు గమనించాయి. మానవతా దృక్పథంలో వారికి సాయం చేసేందుకు అంగీకరించాయి' అని కేంద్రం తెలిపింది. అయితే ఉగ్రవాద కార్యకలాపాలకు అఫ్గాన్ నేలను ఉపయోగించొద్దని ఆసియా దేశాలు స్పష్టం చేశాయి. దేశంలో నిజమైన సమ్మిళిత రాజకీయ విధానాలు రూపొందించాలని సూచించాయి. మహిళలు, మైనారిటీ హక్కులను కాపాడేలా ఉండాలన్నాయి. వారికి విద్యా హక్కు కల్పించాలని సూచించాయిఅఫ్గానిస్థాన్‌లో మహిళలకు యూనివర్సిటీల్లో ప్రవేశాన్ని నిషేధించడంతో కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాలతో కలిసి తాలిబాన్లను విమర్శించింది. ప్రాంతీయ ఉగ్రవాదం, తీవ్రవాదం,

(మిగతా 2లో)

## శ్రీశైల మహాక్షేత్రంలో దర్శనాలలో మార్పులు

**ప్రజా తపన ,శ్రీశైలం**



శ్రీశైల మహాక్షేత్రంలో ఉగాది మహోత్సవాలు ఈ నెల 19 నుంచి 23 వరకు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు కర్ణాటక రాష్ట్రం నుండి ముఖ్యంగా ఉత్తర కర్ణాటక ప్రాంతం నుండి మహారాష్ట్రలోని షోలాపూర్, సాంగ్లీ తదితర ప్రాంతాల భక్తులు తరలివస్తారు. భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకుగాను ఉగాది మహోత్సవాలలో

(మిగతా 2లో)

# స్కిల్ డెవలప్ మెంట్ పై కోర్టును ఆశ్రయిస్తా

**విజయవాడ:**

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌పై టీడీపీ సీనియర్ నేత పయ్యావుల కేశవ్ సవాల్ విసిరారు.. టీడీపీకి చెందిన ఎవరెవరి ఖాతాలకు స్కిల్ డెవలప్‌మెంట్ నిధులు వెళ్లాయో వివరాలు విడుదల చేయగలరా..? అంటూ ఛాలెంజ్ చేశారు. నిధుల విడుదలకు సంతకం చేసిన ప్రేమ్ చంద్రారెడ్డి ప్రస్తావన ఎందుకు తీసుకురావడం లేదంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆలోచనలకు భిన్నంగా అర్జా శ్రీకాంత్ నివేదిక ఇచ్చారన్న పయ్యావుల. సీమెన్స్ సంస్థతో కుదుర్చుకున్న ఒప్పందం.. సాఫ్ట్‌వేర్ వాల్యుయేషన్ సర్టిఫికేషన్ డాక్యుమెంట్లను మీడియాకు విడుదల చేశారు.. పిల్లల భవిష్యత్ కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ఏర్పాటుకు సీమెన్స్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నాం.. ప్రభుత్వం కట్టుకథలతో లేనిపోని ఆరోపణలు చేస్తుందని మండిపడ్డారు.. సీమెన్స్ సంస్థతో ఒప్పందం పేరుతో టీడీపీ పెద్దల ఖాతాల్లోకి నిధులు మళ్లించారనే ఆరోపణలు చేస్తున్నారు.. ఏయే ఖాతాలకు నిధులు వెళ్లాయో.. ఆ వివరాలు వెల్లడించండి.. ఖాతాల నెంబర్లను విడుదల చేయండి..? అంటూ బహిరంగ సవాల్ విసిరారు.సీమెన్స్ సంస్థకు నిధులు విడుదల చేస్తూ ప్రేమ్ చంద్రారెడ్డి సంతకం చేశారు. ప్రేమ్ చంద్రారెడ్డి పేరు ఎందుకు ప్రస్తావించడం లేదు..? అని ప్రశ్నించారు పయ్యావుల.. ప్రేమ్ చంద్రారెడ్డి ఏమైనా నాటి సీఎం చంద్రబాబు చెబితే సంతకం చేశానని చెప్పారా..? అని నిలదీశారు.. ప్రేమ్ చంద్రారెడ్డి కూడా ఆషామాషీగా నిధుల విడుదల చేయలేదు. సాఫ్ట్‌వేర్ వాల్యుయేషన్ చేయించి.. సర్టిఫికేషన్ చేయించిన తర్వాతే నిధులు విడుదల చేశారు. సాఫ్ట్ వేర్ వాల్యుయేషన్ చేసింది కేంద్ర రంగ సంస్థే..



సాఫ్ట్‌వేర్ వాల్యుయేషన్ చేయించిన విషయాన్ని ఈ ప్రభుత్వం ఎందుకు చెప్పడం లేదు..? అని మండిపడ్డారు. సీమెన్స్ వ్యవహారంపై అర్జా శ్రీకాంత్‌ను ఈ ప్రభుత్వం నివేదిక అడిగింది. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లల్లో అధ్యయనం చేసి వచ్చి.. అంతా బాగుందని అర్జా శ్రీకాంత్ నివేదిక ఇచ్చారని తెలిపారు.అర్జా శ్రీకాంత్ ఇచ్చిన నివేదిక ప్రభుత్వ పెద్దలకు నచ్చలేదు.. ఇప్పుడు మరోసారి అర్జా శ్రీకాంత్‌ను విచారణ పేరుతో పిలిచి కొట్టి తమకు అనుకూలంగా నివేదిక ఇప్పించుకుంటారా..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు పయ్యావుల కేశవ్.. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కట్టు కథలు మళ్లీ మొదలు పెట్టారు. ఏదో పెద్ద స్కామ్ జరిగినట్టు చెప్పుకొస్తున్నారు. గత నాలుగేళ్లుగా చెప్పిన కథలే మళ్లీ చెబుతున్నారు. గుజరాత్ రాష్ట్రంతో సీమెన్స్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.. దాన్ని అధ్యయనం చేసి ఏపీ ఒప్పందం కుదుర్చుకుందని వివరించారు. గుజరాత్ సహా ఆరు రాష్ట్రాల్లో సీమెన్స్ సంస్థ ఒప్పందాలు కుదుర్చుకుంది. సీమెన్స్ సంస్థపై జీఎస్టీ విషయంలో ఆరోపణలు వచ్చాయి. 170కు పైగా దేశాల్లో సీమెన్స్ సంస్థ కార్యాకలాపాలు ఉన్నాయి. సీమెన్స్ సంస్థ చంద్రబాబు బినామీ సంస్థ అన్నట్టు ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పది శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే.. మిగిలిన మొత్తాన్ని సీమెన్స్ సంస్థ భరించాలి. ఒప్పందాన్ని సరిగ్గా చదువుకుని విమర్శలు చేస్తే మంచిదని సూచించారు. కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం స్కిల్ డెవలప్‌మెంట్ తరగతుల పర్యవేక్షణ చేపట్టాల్సిన బాధ్యత సీమెన్స్‌దే.. సీమెన్స్ సంస్థకు చెందిన సుమన్ బోస్, డిజైన్ టెక్ సంస్థకు వికాస్ మధ్య లావాదేవీలు జరిగాయి.. దానికీ టీడీపీకి ఏం సంబంధం..? అని నిలదీశారు. జగన్‌పై గతంలో మేం ఆధారాలతో ఆరోపణలు చేశాం. ఆధారాల్లేకుండా ఇప్పుడు ఆరోపణలు చేస్తే కోర్టులకు వెళ్తామని హెచ్చరించారు పయ్యావుల కేశవ్.

# ప్రీతిని ర్యాగింగ్ చేశాను

## నేరాన్ని అంగీకరించిన సైఫ్

**వరంగల్:**

సీనియర్ విద్యార్థి సైఫ్ వేధింపులు భరించలేక ఆత్మహత్యకు పాల్పడి నిమ్స్ లో చికిత్స పొందుతూ మృతిచెందిన డాక్టర్ ధరావత్ ప్రీతి కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. సైఫ్, ప్రీతిని ర్యాగింగ్ చేసిన మాట వాస్తవమేనని పోలీసుల విచారణలో అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని పోలీసులు కోర్టుకు సమర్పించిన కన్ఫెషన్ నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. ఇక ఫిబ్రవరి 26న ప్రీతి మరణం తర్వాత సైఫ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రీతి ఆత్మహత్యకు ర్యాగింగ్ కారణమని పోలీసులు చెప్పగా, అతను దానిని ఖండించాడు. తాను ర్యాగింగ్ చేయలేదని, అయితే అది ర్యాగింగ్ కాదని వాదించాడు. అయితే, పోలీసులు అతని వాట్సాప్ చాట్‌లను తీసి, సైఫ్ ఉద్దేశపూర్వకంగా ర్యాగింగ్‌కు పాల్పడ్డాడని నిర్ధారించారు. ఆ తర్వాత అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఆ తర్వాత నాలుగు రోజుల పాటు జరిగిన విచారణలో సైఫ్ ను ఆధారాలు చూపి ప్రశ్నించగా ర్యాగింగ్ నిజమేనని ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. కస్టడీ ముగియడంతో సైఫ్‌ను ఈ నెల 6న కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టుకు సమర్పించిన నేరాంగీకార నివేదికలో సైఫ్ ర్యాగింగ్‌కు పాల్పడినట్లు అంగీకరించాడు.ప్రీతి మరణంపై నిజనిజాలు తేల్చేందుకు వరంగల్ పోలీసు కమిషనర్ సీపీ ఏవీ రంగనాథ్ స్వయంగా కేసు విచారణ చేపడుతున్నారు? సైఫ్‌ను అరెస్టు చేసిన రోజు ఎంజీఎం ఆస్పత్రిని సందర్శించి పరిపాలనాధికారులతో ఘటన వివరాలు అడిగి తెలుసుకున్న వరంగల్ సీపీ మరోమారు ఎంజీఎంని సందర్శించారు. అక్కడ క్షేత్ర స్థాయిలో వివరాలు సేకరించారు.. ప్రీతి అపస్మారక స్థితికి వెళ్లకముందు విధులు నిర్వర్తించిన ఎమర్జెన్సీ ఆపరేషన్ థియేటర్, అపస్మారక స్థితిలోకి వెళ్లిన గదిని పరిశీలించారు. అంతేకాకుండా ప్రీతితో వైద్యవిద్యనభ్యసిస్తున్న సహచరులను, సీనియర్ పీజీ విద్యార్థులను విచారించారు. సుమారు రెండు గంటల పాటు ఎంజీఎం ఆస్పత్రిని సందర్శించి పూర్తిస్థాయిలో వివరాలు సేకరించారు.మరో వైపు ప్రీతి ఘటన వరంగల్ పోలీస్‌లకు సవాల్‌గా మారింది. ఈ ఘటనపై నేషనల్ మెడికల్ కౌన్సిల్‌తోపాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఇంకా సద్దుమణగలేదు. ప్రీతి అనస్తీషియా తీసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని భావిస్తున్న క్రమంలో టాక్సికాలజీ నివేదికలో ఎలాంటి మత్తు పదార్థాలు తీసుకోలేదనే విషయం వెల్లడి కావడంతో ఈ ఘటనపై మరింత ఆసక్తి నెలకొంది. ప్రీతిని హత్య చేశారని కుటుంబ సభ్యులు బలంగా ఆరోపిస్తున్న క్రమంలో ఈ కేసును చేధించేందుకు స్వయంగా కమిషనరే రంగంలో దిగి దర్యాప్తు చేపడుతున్నారు. ప్రీతి కేసులో ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా ఒకటి, రెండు మార్లు పరిశీలిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇప్పటికే ఆస్పత్రిలో ఆ రోజు ఏం జరిగిందోననే విషయాన్ని తెలుసుకునేందుకు సీసీ ఫుటేజీ రికార్డులను సైతం స్వాధీనం చేసుకున్నారు. అంతే కాకుండా ఆస్పత్రిలో ఆ సమయంలో విధుల నిర్వర్తించిన వైద్యులను, వైద్యసిబ్బందిని సైతం పోలీసులు ఇప్పటికే విచారించారు. ప్రీతి, సైఫ్ మొబైల్ ఫోన్‌ల నుంచి లభిస్తున్న సాంకేతిక ఆధారాలను సరిపోలుస్తూ ప్రీతి మరణం వెనుక ఉన్న అసలు విషయాలు వెలుగులోకి తెచ్చేందుకు పోలీస్ కమిషనర్ తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు

# నాయకుల జట్టు

(మొదటిపేజీ తరువాయి)

బీసీసఐ అధికారులు ఇద్దరు ప్రధానులకు జ్ఞాపికలను అందించారు. అంతకుముందు ఇద్దరు ప్రధానులు పీఎం ఫ్రెండ్ షిప్ హాల్ ఆఫ్ ఫేమ్ కు వెళ్లారు. అక్కడ రవిశాస్త్రి వారిద్దరికీ స్వాగతం పలికి హాల్ ఆఫ్ ఫేమ్, ఇండియా ఆస్ట్రేలియా క్రికెట్ చరిత్ర గురించి వివరించారు.

**ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించిన ఆస్ట్రేలియా ప్రధాని**

భారత పర్యటనలో ఉన్న ఆస్ట్రేలియాప్రధాని ఆంథోని అల్బనీస్ భారత మొట్టమొదటి స్వదేశీ విమాన వాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన భారత నావికాదళ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత నౌకపై ఉన్న యుద్ధ విమానంలో కాసేపు కూర్చున్నారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌ను సందర్శించిన తొలి విదేశీ ప్రధాని అల్బనీస్ కావడం విశేషం. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక ఆహ్వానం మేరకు భారత్ పూర్తి దేశీయంగా నిర్మించిన ఐఎన్ఎస్ విక్రాంత్ సందర్శనకు వచ్చాను. ఇక్కడకు రావడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్‌ను ప్రధాన కేంద్రంగా ఉంచాలనే ఆస్ట్రేలియా ప్రభుత్వ విధానానికి నా పర్యటన నిదర్శనం. ముందుచూపుతో రెండు దేశాల మధ్య





సైనిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారు" అని అల్బనీస్ అన్నారు.

ఈ సందర్భంగా ఆయన ఈ ఏడాది తర్వాత మలబార్ నౌకాదళ విన్యాసాలకుఆస్ట్రేలియా నాయకత్వం వహిస్తుందని ప్రకటించారు. అలానే భారత్ తొలిసారి ఆస్ట్రేలియా-అమెరికా సంయుక్తంగా నిర్వహించే టాలిస్మాన్ విన్యాసాల్లో పాల్గొననుంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్-ఆస్ట్రేలియా వ్యూహాత్మక భాగస్వాములుగా వ్యవహరిస్తున్నాయి. ఈ ప్రాంతంలో చైనా దూకుడుకు కళ్లెం వేసేందుకు భారత్, అమెరికా, జపాన్‌లు సంయుక్తంగా చేపడుతున్న మలబార్ విన్యాసాల్లో 2020 నుంచి ఆస్ట్రేలియా కూడా పాల్గొంటుంది. అంతకుముందు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోని అల్బనీస్, భారత ప్రధాని నరేంద్ర మోదీ బోర్డర్ - గావస్కర్ సిరీస్‌లో భాగంగా భారత్ - ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగో టెస్టు మ్యాచ్‌ను కాసేపు వీక్షించారు.

# శ్రీశైల మహాక్షేత్రంలో దర్శనాలలో మార్పులు

(మొదటిపేజీ తరువాయి)

భక్తులందరికీ స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించడం జరుగుతుంది. ఉత్సవరోజులలో స్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం ఉండదు. అయితే ఉత్సవాలకంటే 10 రోజుల ముందునుంచే భక్తులు శ్రీశైలాన్ని సందర్శిస్తారు. ఈ కారణంగా ఉత్సవాల ముందు నుంచే అనగా 9 నుంచి 18 వరకు నిర్దిష్ట వేళలలో నాలుగు విడతలుగా భక్తులకు శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం కల్పించడం జరిగింది. ఈ స్పర్శదర్శనం టికెట్ రుసుము రూ. 500.00లుగా నిర్ణయించబడింది. ఒక్కొక్క విడతలో 1500 టికెట్లు మాత్రమే ఇస్తారు. ఇవ్వబడుతాయి

శ్రీ స్వామివారి స్పర్శదర్శన వేళలు సమయం

**మొదటి విడత**

ఉ4:30 నుండి ఉ. గం.6.00 వరకు స్వామివారి అలంకార దర్శనం.ఉ. గం.6.00 నుండి ఉ.గం.8.00 వరకు శ్రీ స్వామివారి స్పర్శదర్శనం 1500. రూపాయలు.

ఉ.గం.8.00 నుండి ఉ.గం.11.30 వరకు శ్రీ స్వామివారి అలంకార దర్శనం

**రెండవ విడత**

ఉ 11.30 నుండి మ. గం. 1.30 వరకు శ్రీ స్వామివారి స్పర్శదర్శనం 1500రూపాయలు.మ. గం1.30 నుండి సా గం. 4.00 వరకు శ్రీ స్వామివారి అలంకార దర్శనం.శ్రీ స్వామివారి అలంకార దర్శనం కల్పించబడుతుంది. సా గం. 5:20 నుండి రా.గం. 7.30 వరకు స్వామివారి అలంకార దర్శనం.

**మూడవ విడత**

రాగం 7.30 నుండి రా. గం.9.30 వరకు శ్రీ స్వామివారి స్పర్శదర్శనం1500 రూపాయలు. రా. గం 9:30 నుండి రా.గం. 10.30 వరకు స్వామివారి అలంకార దర్శనం.

**నాలుగవ విడత**

రా గం 10:30 నుండి రా. గం. 11.30 వరకు శ్రీ స్వామివారి స్పర్శదర్శనం 1500రూపాయలు.కాగా భక్తులందరికీ స్పర్శదర్శనం కల్పించినట్లయితే రోజుకు గరిష్టంగా 15వేల మందికి మాత్రమే దర్శనాలు కల్పించగలం. అయితే ఉత్సవ రోజులలో రోజుకు సుమారు 60వేల నుంచి 80వేలమంది దాకా భక్తులు ఆలయాన్ని సందర్శించే అవకాశం ఉంటుంది. భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకుగాను ఉత్సవ రోజులలో కేవలం శ్రీస్వామివారి అలంకార దర్శనానికి (లఘుదర్శనానికి) మాత్రమే అవకాశం కల్పించబడింది.కాగా ఇప్పటికీ ఈ విషయమై బాగల్ కోట్ జిల్లా రబ్బవిలో కర్ణాటక మరియు మహారాష్ట్రలోని పలు భక్తసంఘాలు, పాదయాత్ర బృందాలు, స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులతో దేవస్థానం. తేది 05.03.2023న సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.-భక్తులందరికీ అవగాహన కల్పించేందుకుగాను ఈ సమావేశంలో ఉత్సవరోజులలో దర్శన సంబంధిత ఏర్పాట్ల గురించి భక్త బృందాల ప్రతినిధులకు తెలియజేయడం కూడా జరిగింది. ఈ శ్రీశైల జగద్గురు పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామశివాచార్య మహాస్వామివారు కూడా సమావేశానికి విచ్చేసి తమ అనుగ్రహభాషణం చేసారు.

# తీహార్ జైలుకు ఈడీ అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

దర్యాప్తు సంస్థ. సెల్‌ఫోన్‌లలో ఆధారాల్లేకుండా వాటిని నిర్వీర్యం చేయడం సహా పదేపదే మొబైల్స్ మార్చడంపై అనుమానం వ్యక్తం చేస్తున్న అధికారులు...సిసోడియాను ఈ విషయమై ప్రశ్నించనున్నారు. ఢిల్లీ ఎక్సైజ్ మినిస్టర్‌గా ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలపైనా విచారణ జరుపుతున్నారు. ఈ పాలసీ అమల్లో భాగంగా భారీ మొత్తంలో లంచాలు ఇచ్చిన వారికే లిక్కర్ ట్రేడింగ్ లైసెన్స్‌లు జారీ చేసినట్టు అఃఎ ఆరోపిస్తోంది. అయితే...ఆమ్ ఆద్మీ పార్టీ మాత్రం ఈ ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తోంది. ఆ తరవాత మొత్తంగా ఈ పాలసీనే రద్దు చేసింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ దీనిపై సీబీఐ విచారణ జరపాలని ప్రతిపాదించిన తరవాతే దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాయి. మనీ లాండరింగ్ కింద కేసు నమోదు చేసిన ఈడీ అప్పటి నుంచి విచారణ కొనసాగిస్తూ వస్తోంది. ఇప్పటి వరకూ ఈ కేసులో 11 మందిని అరెస్ట్ చేశారు. సిసోడియాను విపాసన సెల్‌లో కాకుండా ఇతర నేరస్థులతో కలిపి ఉంచారని ఆరోపిస్తోంది ఆప్. సిసోడియాను విపాసన సెల్‌లో ఉంచాలన్న తమ అభ్యర్థనను కోర్టు అంగీకరించినా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తోంది. ఆప్ జాతీయ ప్రతినిధి సౌరభ్ భరద్వాజ్ ఈ మేరకు విమర్శలు చేశారు. "తిహార్ జైల్లో విపాసన సెల్‌లో సిసోడియాను ఉంచాలని మేం కోర్టుకి రిక్వెస్ట్ పెట్టుకున్నాం. అందుకు కోర్టు అంగీకరించింది కూడా. కానీ సిసోడియాను ఇతర నేరస్థులతో కలిపి జైల్ నంబర్1లో ఉంచారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై సమాధానం ఇవ్వాలని అన్నారు. అయితే అధికారులు మాత్రం ఇందులో ఎలాంటి పక్షపాతం లేదని చెబుతున్నారు. సీనియర్ సిటిజన్స్‌ని ఉంచే సెల్‌లోనే సిసోడియాను ఉంచామని వివరించారు. ఇదే సమయంలో కోర్టు సిసోడియాకు కొన్ని అనుమతులు ఇచ్చింది. భగవద్గీత, అద్దాలు, మందులు తీసుకెళ్లేందుకు అంగీకరించింది. మెడిటేషన్ చేసుకునేందుకూ తిహార్ జైలు అధికారులు అనుమతినిచ్చారు. 10వ తేదీన సిసోడియా బెయిల్ పిటిషన్ పై విచారణ జరగనుంది. ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో సీబీఐ 7 రోజుల పాటు ప్రశ్నించింది. అయితే సిసోడియా సహకరించలేదని సీబీఐ వర్గాలుచెబుతున్నాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణంలో సిసోడియా కీలక పాత్ర పోషించాడని రిమాండ్ రిపోర్టులో సీబీఐ ఆరోపించింది.

# ఆఫ్గన్ కు భారీగా భారత్ గోధుములు

(మొదటిపేజీ తరువాయి)



మితిమీరిన దూకుడు, డ్రగ్ ట్రాఫికింగ్ వంటి అంశాలను ఆసియా దేశాలు నేడు చర్చించాయి. వీటిని అడ్డుకొనేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలని చర్చించాయి. అఫ్గాన్‌లో ఉగ్రవాదానికి నివాసం, ట్రైనింగ్, ప్లానింగ్, ఆర్థిక సాయం చేయకూడదన్నాయి. భారత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కజక్‌స్థాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజికిస్థాన్, తుర్క్మెనిస్థాన్, ఉజ్బెకిస్థాన్ దేశాల సీనియర్ ప్రతినిధులు, ప్రత్యేక రాయబారులు పాల్గొన్నారు. యూఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్, డ్రగ్స్- నేరాలపై యూఎన్ కార్యాలయ అధికారులు వచ్చారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# తగ్గేది లేదంటున్న ఉద్యోగులు...

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో వ్యవహరిస్తున్న తీరు ఉద్యోగ సంఘాల నేతలను తీవ్రంగా నిరాశపరుస్తోంది. మొదట్లో అనుకున్నది ఒకటి ఇప్పుడు జరుగుతోంది ఒకటని మధనపడుతున్నారు. సమయాజనికి జీతాలే రావడం లేదు. డీఏలు అసలు ఇవ్వడం లేదు. ఫిట్ మెంట్ తగ్గించిన పీఆర్ఎస్ ఇచ్చారు. తాను దాచుకున్న జీపీఎఫ్‌ను ప్రభుత్వం వాడేసుకుంది. కొన్నాళ్లుగా సీపీఎస్ కు సంబంధించిన మొత్తమూ చెల్లించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. రిటైర్మెంట్ వయసు పెంచారు కాబట్టి రిటైర్మెంట్లు లేవు కానీ వీఆర్ఎస్ తీసుకున్న వారికి చుక్కలు కనిపిస్తున్నాయి. ఇవి కాకుండా పని పరమైన అనేక సమస్యలను వారు ప్రభుత్వం ముందు పెడుతున్నారు. కానీ ప్రభుత్వానికి ఉన్న సమస్యే నిధులు. మరి ఇప్పుడు ఉద్యోగుల్ని ఎలా కూల్ చేస్తారు? ఉద్యోగ సంఘాల డిమాండ్లు నిజానికి కొత్తవి కాదు. పాత సౌకర్యాలు కల్పించమని.. తాము దాచుకున్న డబ్బులు తమకు ఇవ్వాలని.. సమయానికి జీతాలివ్వాలని కోరుతున్నారు. అలాగే ప్రధానంగా పదేళ్ల సర్వీసు పూర్తయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులర్ అంశం సహా అనేక డిమాండ్లను ప్రభుత్వం ముందు పెడుతున్నారు. 13 వేల మందిని రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతున్నారు. అలాగే పెండింగ్ డీఏల చెల్లింపు, సీపీఎస్‌పై ప్రభుత్వ నిర్ణయం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు తదితర అంశాలున్నాయి. ఇవికాకుండా పెండింగ్‌లో ఉన్న రెండు డీఏల అంశానికి సంబంధించి ఎన్నికల కోడ్ ముగిశాక ఒక డీఏ ఇస్తామని ఇప్పటికే ప్రభుత్వం నియమించిన కమిటీ హామీ ఇచ్చింది. సీపీఎస్‌పై కూడా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెబుతోంది. సీపీఎస్ ఉద్యోగులపై నమోదు చేసిన 1,600 కేసులను కూడా మాఫీ చేసేందుకు కమిటీ–అంగీకారం తెలిపింది. గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగుల బదిలీలపైనా అంగీకారం తెలియజేసింది. వారికి సర్వీస్ రూల్స్, జాబ్ ఛార్ట్ సిద్ధం చేస్తామని హామీఇచ్చింది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలు, ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు, రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం భూ కేటా తున్న క్రమంలోనే ప్రభుత్వం సీఎస్ నేతృత్వంలో ఉద్యోగ సంఘాలతో మంగళవారం భేటీ ఏర్పాటుచేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.మంత్రి బొత్స సత్య నారాయణ, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డితో ఉద్యోగ సంఘాలతో చర్చలు ప్రారంభించారు. ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు జరిపి వారి సమస్యలపట్ల సానుకూలంగా ప్రభుత్వం ఎలా వ్యవహరించ బోతోం దన్న అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై పార్టీ నేతలు, ప్రభుత్వ పెద్దలు పూర్తి స్థాయిలో దృష్టి సారించి వాటిని గెలిచితీరాలన్న ధ్యేయంతో ఉన్నారు. ఈ పరిస్థితుల్లోనే ఉద్యోగ సంఘాలు ఉద్యమ కార్యాచరణకు దిగడం పట్ల ప్రభుత్వ పెద్దలు కూడా వారిపై కొంత అసంతృప్తితోనే ఉన్నట్లు కనిపిస్తోంది. ఉద్యోగ సంఘాలు గతంలో ఏవైతే డిమాండ్లతో ఉద్యమానికి దిగుతామని ప్రభు త్వానికి చెప్పాయో ఇప్పుడు కూడా అవే డిమాండ్లతో ఉద్యమ కార్యాచరణ ప్రకటించడం జరిగిందని అంటున్నారు. వాటిని అమలు చేస్తామని గతంలోనేచెప్పామంటున్నారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారి సమస్యల పట్ల తాము సానుకూలంగానే ఉంటామని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. సీఎం గా జగన్ వస్తే సీపీఎస్ రద్దు అవుతుందని.. ఊహించనంత ఫిట్ మెంట్‌తో పీఆర్సీ ఇస్తారని డీఏలు ఆపరని.. ఇలా రకరకాలుగా ఉద్యోగులు ఊహించుకున్నారు. కానీ వాస్తవంగా జరుగుతోంది వేరు. జీతాలే సరిగ్గా రావడం లేదు. ఐఆర్ కంటే ఫిట్ మెంట్ తగ్గించారు. డీఏలు అన్నీ ఆపి ఒక్కసారి ఇచ్చి ఆ లోటును భర్తీ చేశారు. మొత్తంగా తాము మోసపోయామనుకుంటున్నారు. అదే సమయంలో జీపీఎఫ్ లు సహా అనేక ఆర్థిక పరమైన అంశాల్లో ఉద్యోగులు రగిలిపోతున్నారు. అందుకే ఉద్యమ కార్యచరణను ప్రకటించారు. వీరిని చల్లబర్చాలంటే.. ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలి. అంత ప్రయోజనాలు కల్పించాడనికి ప్రభుత్వం వద్ద వెసులుబాటు లేదు. ఈ సమస్యను ప్రభుత్వం ఎలా అధిగమిస్తుందనేది కీలకం.

# నల్లమల్లలో మదర్ టైగర్ ఆపరేషన్

**కర్నూలు:**

నల్లమల అటవీ ప్రాంతం అయిన ఆత్మకూరు డివిజన్, గుమ్మాడాపురం అటవీ ప్రాంతంలో మదర్ టైగర్ టీ 108 ఆపరేషన్ ముమ్మరంగా సాగుతుంది. కనిపించకుండా పోయిన తల్లి పులి కోసం అటవీ శాఖ ఆధ్వర్యంలో గుమ్మడ పురం నల్లమల్ల అటవీ ప్రాంతంలో సుమారు 70 ట్రాప్ కెమెరాలతో అన్వేషణ కొనసాగుతుంది. ఇప్పటి వరకూ తల్లిపులి ఆచూకీ కనిపించలేదు. చివరి ప్రయత్నంగా ప్రత్యేక డ్రోన్ కెమెరా బృందాలను అటవి శాఖ అధికారులు రంగంలో దించారు. డ్రోన్ కెమెరాలతో గుమ్మడాపురం అడవి శాఖ పరిధిలో ప్రత్యేకంగా ఏరియల్ సర్వే నిర్వహిస్తున్నారు. ఏరియల్ సర్వేలో తల్లిపులిని గుర్తిస్తే పిల్ల పులులను దాని వద్దకు చేర్చే అవకాశం ఉంది. అయితే తల్లి పులి కదలికను అంచనావేసి ఆ తర్వాతనే నిర్ణయం తీసుకోనున్నారు. ఒకవేళ తల్లి పులి జాడ తెలియకపోతే తిరుపతి జూ కు ఆడ పసి పులి పిల్లలను తరలించే అవకాశం ఉంది. తల్లి పులి మనుగడపై రోజు రోజుకు అనుమానాలు పెరుగుతున్నాయని అటవీ అధికారులు చెబుతున్నారు. చివరి సారిగా డిసెంబర్ లో ట్రాప్ కెమెరా లో ట్రేసౌట్ చేశారు. ఆ తర్వాత దాని ఆచూకీ నేటి వరకు అటు విశాఖ అధికారులు గుర్తించింది లేదు. ప్రస్తుతం కూడా పులి పిల్లలు లభ్యమైన అటవీ పరిసరాల్లో ఎక్కడా కూడా తల్లి పులి పాద ముద్రలు లభించలేదు. తలిపులి ఉందా లేదా అన్నది సస్పెన్స్‌గా మారింది. అటవీశాఖ ఆధ్వర్యంలో పట్టువదలని విక్రమార్కుల్లా డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ వైల్డ్ కంజర్వేషన్ దృష్టికి తీసుకెళ్లి మదర్ టైగర్ఆపరేషన్ ఇందులో భాగంగా ఇప్పటికే ఎన్ టి సి ఏ కూడా రంగంలో దిగింది. ఈ బృందం ఆత్మకూరులోనే ఉండి.. పర్యవేక్షిస్తున్నట్లు ఎన్ ఎస్ టి ఆర్ అధికారులు చెబుతున్నారు. అధికారుల అన్వేషణ ఎలా ఉన్నప్పటికీ ప్రస్తుతం బిక్కు బిక్కుమంటూ ఆత్మకూరు అటవీ అధికారుల చెంతే నాలుగు ఆడ పసి పులి కూనలు మగ్గుతున్నాయి. అధికారులు వీటి సంరక్షణకు పడుతున్న పాట్లు పడుతున్నారు. తల్లి పులి వయస్సు 8 సంవత్సరాలు ఉండొచ్చని, టైగర్ నంబర్ 108 గా గుర్తించామని అధికారులు చెబుతున్నారు. పులి పిల్లలు లభ్యమైన ప్రాంతంలో తల్లి పులి అరుపులు విన్నామని సిబ్బంది వెల్లడించారు. తల్లి కోసం గాలిస్తున్నామని.. పిల్లలకు దూరమైన తల్లి పులి ప్రవర్తనను అంచనా వేయలేమన్నారు. చాలా ఉద్రేకంగా ఉంటుందని కాబట్టి అత్యంత జాగ్రత్తగా అంచనా వేస్తున్నామన్నారుఒకేసారి నాలుగు పిల్లలకు పులి జన్మనివ్వడం అరుదని.. పైగా అడ పులులు కావడం దేశ చరిత్రలోనే అత్యంత అరుదని అటవీ శాఖ అధికారులు చెబుతున్నారు. తల్లి పులి జాడ లేకపోతే రెండేళ్లు సంరక్షించి అటవీ ప్రాంతం లో వదిలేస్తామని అటవీ అధికారులు చెబుతున్నారు.

# ఈజీ మనీ కోసం గంజాయి సాగు

**కాకినాడ:**

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గంజాయి గుప్పుమంటుంది. చెడు వ్యసనాలకు బానిసై మత్తులో జోగుతూ గంజాయి సేవించడమే కాకుండా ఎదుటివారికి విక్రయించి డబ్బులు సంపాదించి మరింత జల్సాలు చేసేందుకు ఉత్సాహం చూపిస్తున్న యువత ఇటీవల కాలంలో పోలీసులు దాడుల్లో అరెస్టైన పరిస్థితి కనిపిస్తుంది. గంజాయి జోరుగా చేతులు మారుతుండడంతో నిఘా పెట్టిన జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి అటు తూర్పుగోదావరి జిల్లా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోను ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. అదే విధంగా కాకినాడ జిల్లా పరిధిలో కూడా ఎస్పీ రవీంద్రనాథ్ బాబు నిఘా పెంచడంతో గంజాయి కేసులు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఈ కేసుల్లో దొరుకుతున్న వారందరూ ఎక్కువగా 25 ఏళ్ల లోపు యువకులే కావడం ఆందోళన కలిగించే అంశంగా కనిపిస్తోంది. గంజాయ విక్రయాల జరుపుతున్న ముగ్గురు వెస్ట్ బెంగాల్ యువకులు పోలీసులకు చిక్కారు. అంబేద్కర్ జిల్లా కోనసీమ జిల్లా ఆలమూరు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జొన్నాడ వద్ద గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో రావులపాలెం సీఐ ఎన్. రజని కుమార్, ఆలమూరు ఎస్సై శివ ప్రసాద్ లు సిబ్బందితో కలసి దాడులు చేశారు. ఆ గ్రామ శివారులో అక్రమంగా గంజాయి కలిగి ఉన్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు 21 కేజీల గంజాయిని ఆలమూరు తహశీల్దార్ శెట్టి, జొన్నాడ వీఆర్వో వెంకటేశ్వరరావు సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ ముగ్గురు వెస్ట్ బెంగాల్ రాష్ట్రం నుంచి ఆలమూరు మండలంలో వివిధ బట్టీలలో పనులు చేసుకోవడానికి వచ్చారు. అయితే ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయిని ఈ ప్రాంతానికి తీసుకువచ్చి అమ్ముతున్నట్లు పోలీసులు వివరించారు. చెడు వ్యసనాలకు బానిసై, గంజాయి తాగుతూ, చుట్టు పక్కల గ్రామాల్లో అమ్ముతున్న ఏడుగురు యువకులను అమలాపురం పోలీసులు అరెస్టు చేశారు. వాళ్లంతా 24 ఏళ్ల లోపు యువకులే కావడం గమనార్హం. ఏజెన్సీ ప్రాంతమైన చింతపల్లిలో గంజాయిని కొనుగోలు చేసుకుని, అమలాపురం పట్టణంలోని సావరం బైపాస్ దగ్గర మారుమూల ప్రదేశంలో గంజాయిని పంచుకుంటుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. త్రిపురారి సాయి సూర్య జగదీష్, దూలం వీరేంద్ర కుమార్, గోకరకొండ కొండబాబు, జుత్తిక పవన్, వాసంశెట్టి ప్రసాద్, బెహర కళ్యాణ్, కముజు నరసింహ ఏడుగురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి సుమారు 21 కేజీల గంజాయిని, 6 సెల్ ఫోన్లను స్వాధీనపరుచుకున్నట్లు వెల్లడించారు. నిందితులను కోర్టు ఆదేశాలతో రిమాండ్ కు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చెడు వ్యసనాలకు బానిసై గంజాయి రవాణా చేస్తున్న ఆరుగురు యువకులను ముమ్మిడివరం పోలీసులు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 70 వేల విలువ చేసే 23 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన నర్సీపట్నం చుట్టుపక్కల నుంచి గంజాయి రవాణా అవుతున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో ముమ్మిడివరం మండలం అన్నంపల్లి అక్విడెట్ వద్ద గంజాయి రవాణా జరుగుతున్నట్లు సమాచారం రావడంతో ఎస్సై సురేష్ బాబు ఆధ్వర్యంలో పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. అక్కడ గంజాయి ప్యాకెట్లు పంచుకుంటున్న నక్కా మధు, మాకే అబ్బులు, కొండేపూడి సిద్ధార్థ కుమార్, మోకా చంటి, మోకా శ్రీనివాసరావు, పెనుమాల విజయ్ కుమార్ అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 23 కేజీల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. ముమ్మిడివరం తహసీల్దార్ ఎడ్ల రాంబాబు, వీఆర్వోలు వీఎస్ కిరణ్, వై రాధాకృష్ణ సమక్షంలో గంజాయి స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితుల నుంచి నాలుగు మోటర్ సైకిల్స్, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

# నేములో...ఏముంది... లైట్ తీస్కో...

**న్యూఢిల్లీ,:**

మోడీ సర్కార్ కేంద్రంలో అధికార పగ్గాలు చేపట్టిన ఈ ఎనిమిదేళ్ల కాలంలో దేశంలో నగరాలు పట్టణాలు, వీధులు, ప్రాంతాల పేర్లు మార్చడానికి ప్రయత్నాలు ఎక్కవ అయ్యాయి. అయితే ఈ పేర్ల మార్పు ప్రక్రియపై దేశ సర్వోన్నత న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. గతంలో భారత్ పై దాడులు చేసి, దేశాన్ని దోచుకోవడం ఆలయాలను ధ్వంసం చేయడం వంటి దారుణా లకు పాల్పడిన రాజుల పేర్లు ఇప్పటికీ ఢిల్లీతో సహా అనేక ప్రదేశాలలోని రోడ్లకు, వీధులకు కొనసాగడాన్ని ప్రశ్నిస్తూ దాఖలైన ఒక ప్రజాప్రయోజనాల వ్యాజ్యంపై సుప్రీంకోర్టు స్పందించింది.దాడులకు పాల్పడినవారు పెట్టిన పేర్లను మార్చాలని కోరిన ఈ వ్యాజ్యాన్ని సుప్రీం కొట్టివేసింది. భారతదేశం ఈ ఆధునిక యుగంలో కూడా గత కాలపు సేతు బంధనాలను తవ్వుకోవడానికే పరిమితం అవ్వడం సరి కాదని ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దేశంలోని అనేక రోడ్లు, వీధులు, ప్రదేశాలు, పట్ట ణాలు, నగరాలకు ఇప్పటికీ ఒకప్పటి పేర్లే కొనసాగడం ఏమిటని ప్రశ్నిస్తూ, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ వంటి దేశాలలో హిందూ మతానికి చెందిన వ్యక్తుల పేర్లను తొలగించిన విషయాన్ని తన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యంలో పిటిషనర్ ప్రస్తావించారు.అయితే ఈ పిటిషన్ ఏ విధంగా చూసినా ప్రజాప్రయోజన వ్యాజ్యం కిందకి రాదని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. సమాజంలో విద్వేషాలు పెచ్చరిల్లడానికి కొందరు చేస్తున్న ప్రయత్నాలకు వంత పాడేలా ఈ పిటిషన్ ఉందని వ్యాఖ్యానించింది. దేశంలో మత విద్వేషాలు పెచ్చరిల్లాలని కోరుకుంటున్నారా అని ప్రశ్నిస్తూ పిటిషనర్ ను మందలించింది.ఇటువంటి పిటిషన్లు వేయడం భావ్యం కాదని విస్పష్టంగా పేర్కొంది. అనివార్యం అనుకుంటే తప్ప పేర్ల మార్పు ఏ విధంగానూ ఆమోదయోగ్యం కాదని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. ఈ రీతిలో పేర్ల మార్పు అన్నది స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాలు కలుగుతాయేమో తప్ప దీర్ఘ కాలంలో ఇది సమాజంలో చీలికలకు, అశాంతికి దారి తీస్తుందని అభిప్రాయపడింది. భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో మతోన్మాదానికి స్థానం లేదని అ ప్రజలంతా సౌభ్రాతృత్వంతో మెలగాలని రాజ్యాంగ ఉపోద్ఘాతంలోనే ఉందని కోర్టు స్పష్టం చేసింది.

# హై శాలరీ జాబ్స్ కాదు... ప్రశాంతత కావాలి

## ఇండియన్ ఎంప్లాయిస్ మనోగతం

**హైదరాబాద్:**

జాబ్ లేకపోతే ఓ బాధ. ఉంటే మరో బాధ. పోనీ ఉద్యోగం మానేసి ఏదైనా వ్యాపారం చేసుకుందామా అంటే కట్టాల్సిన ఇఓఎల చిట్టా కనిపించి ఆగిపోతారు. నచ్చినా నచ్చకపోయినా ఉద్యోగం చేసే వాళ్లు తీవ్రమైన ఒత్తిడితో కుంగిపోతున్నారు. లక్షల కొద్ది జీతాలు వస్తున్నా ప్రశాంతత దొరకడం లేదు. పని గంటలు పెరుగుతున్నాయి. ఇదంతా తట్టుకోలేకే కొత్త ట్రెండ్‌కు తెర తీసేందుకు రెడీ అయిపోతున్నారు. అదే జాబ్ ఎక్స్‌ఛేంజ్.అంటే హై శాలరీ ఉన్న ఉద్యోగానికి బదులుగా తక్కువ జీతమున్న ఉద్యోగం చేయడం అన్నమాట. యూకేకు చెందిన ఓ కంపెనీ చేసిన సర్వేలో ఈ ఆసక్తికర విషయం వెల్లడైంది. దాదాపు 88% మంది ఇండియన్ ఎంప్లాయీస్ జాబ్ ఎక్స్‌ఛేంజ్‌కు ఆసక్తి చూపుతున్నారని తేలింది. కేవలం మానసిక ఆరోగ్యం కోసం హైయెస్ట్ శాలరీ ఉన్న జాబ్‌ను వదులుకుని, దానికి బదులుగా తక్కువ జీతమున్న ఉద్యోగం ఎంపిక చేసుకునేందుకు రెడీగా ఉన్నట్టు చెబుతున్నారు. ఇండియాలో దాదాపు 25% మంది వీకెండ్ తరవాత పని మొదలు పెట్టేందుకు చాలా యాంక్సిటీగా ఫీల్ అవుతున్నట్టు చెప్పారు. దాదాపు 26% మంది రోజు పూర్తయ్యేలోగా ఎగ్జాస్ట్ అయిపోతున్నట్టు వివరించారు. కరోనా తరవాత చాలా మంది మెంటల్ హెల్త్‌పై శ్రద్ధ వహిస్తున్నారని, ఎక్కువ జీతాలొచ్చే ఉద్యోగాల కన్నా ప్రశాంతత ముఖ్యమని భావిస్తున్నారని సర్వే వెల్లడించింది. శాలరీ స్ట్రక్చర్ మార్చేసి తక్కువ జీతాలిచ్చి, పని తక్కువ చేయాలని కోరుకుంటున్నారు. ఇంత ఆందోళనకు కారణం...పని గంటలు విపరీతంగా పెరగడం. దాదాపు 33% మంది భారత్‌లోని ఉద్యోగులు స్ట్రెస్‌ను తట్టుకోలేకపోతున్నామని చెప్పారు. ఒత్తిడి కారణంగా పనిపై శ్రద్ధ పెట్టలేకపోతున్నామని 34% మంది చెప్పారు. 31% మంది ఉద్యోగులు తోటి వారితో మాట్లాడేందుకూ సమయం ఉండడం లేదని, 26% మంది ప్రొడక్టివిటీ పడిపోతోందని ఫిర్యాదు చేశారు. ఇప్పుడిలా కంప్లెయింట్‌లు చేసే ఉద్యోగులంతా అంతకు ముందు బాగా పని చేసిన వారేనని సర్వే చెబుతోంది. అయితే...రాను రాను పని ఒత్తిడి పెరుగుతుండటం వల్ల వాళ్ల ప్రియారిటీ మానసిక ప్రశాంతతకు మారిందని తెలిపింది. ఫ్యామిలీతో సమయం గడిపేందుకు కూడా ఉండటం లేదని చాలా మంది అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో వాళ్లతో కన్నా కంపెనీ మేనేజర్లతోనే ఎక్కువ టైమ్ స్పెండ్ చేయాల్సి వస్తోందని వాపోతున్న వారూ ఉన్నారు. వర్క్‌లోడ్ పెరిగే కొద్ది "ఈ ఉద్యోగం అవసరమా" అని చాలా మంది డిప్రెషన్‌కు లోనవుతున్నారని సర్వే స్పష్టం చేసింది. మొత్తం 10 దేశాల్లోని 2,200 మంది ఉద్యోగులను ఇంటర్వ్యూ చేసి ఈ వివరాలు వెల్లడించింది. అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీలోని ఎంప్లాయిస్‌పై సర్వే చేసింది. ఇండియాలోని 200 మంది ఉద్యోగులు ఈ సర్వేలో పాల్గొన్నారు. ఈ మధ్య కాలంలో ప్రపంచవ్యాప్తంగా బడా కంపెనీలన్నీ లేఆఫ్‌లు కొనసాగిస్తున్నాయి. వేలాది మందిని ఒకేసారి తొలగిస్తున్నాయి. గూగుల్, మెటా, అమెజాన్ కంపెనీలు విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. ఈ క్రమంలోనే ఈ సర్వే వెలుగులోకి వచ్చింది.



# డోలాయమానంలో కోమటిరెడ్డి

**నల్గొండ:**

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, భువగిరి ఎంపీ కొంటి రెడ్డి వెంకట రెడ్డి పార్టీ మారుతున్నారా? మారే ఆలోచన చేస్తున్నారా? అంటే, అవునని చెప్పలేము. కాదనీ అనలేము. అయన పార్టీ మార వచ్చు, మారక పోనూ వచ్చు. నిజానికి ఈ చర్చ ఈ రోజుది కాదు. పీసీసీ రేసులో రేవంత్ రెడ్డి చేతిలో ఓటమి చవిచూసిన నాటి నుంచి, కోమటి రెడ్డి అసంతృప్తితో రగిలిపోతూనే ఉన్నారు. అలాగే, అనేక సందర్భాలలో అసంతృప్తి బాహాటంగా వ్యక్తం చేస్తూనే వస్తున్నారు. పార్టీ మారే అలోచన చేస్తున్నారనే వదంతులు వినిపిస్తూనే ఉన్నాయి. మరోవంక ఆయన సోదరుడు, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి, బీజేపీలో చేరిన తర్వాత అయితే ఆ వదంతులు ఇంకా బలంగా వినిపించాయి. అయినా, వెంకట రెడ్డి పార్టీ మారలేదు. చేయి వదల లేదు. హస్తం పార్టీలోనే కొనసాగుతున్నారు. రాజగోపాల రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్ధిగా బరిలో దిగినా, వెంకట రెడ్డి తమ్ముడి తరపున ప్రత్యక్షంగా ప్రచారం చేయలేదు. అలాగే, కాంగ్రెస్ స్టార్ క్యాంపైనర్ పదవిలో ఉండి కూడా కాంగ్రెస్ అభ్యర్ది పాల్వాయి స్రవంతి పక్షాన ప్రచారంలో పాల్గొన లేదు. ఆస్ట్రేలియా వెళ్లి ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తిరిగొచ్చారు. అయినా ఆయన కాంగ్రెస్ పార్టీలో ఉన్నాంటే ఉన్నారు అన్నట్లుగానే ఉన్నారు. అప్పుడప్పుడు సంచలన ప్రకటనలు, వివాదస్పద వ్యాఖ్యలు చేయడం మినహా పెద్దగా రాజకీయ వేదికల మీద కనిపించడం లేదు. మరో వంక రేవత్ రెడ్డి వర్గం కూడా ఏదో విధంగా కోమటి రెడ్డిని బయటకు పంపేందుకు ప్రయత్నిస్తూనే వస్తోంది. రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన అద్దంకి దయాకర్ వంటి నాయకులు వెంకట రెడ్డిని రెచ్చగొడుతున్నారు. అయితే,ఆయన ఒకసారి రెచ్చిపోయినా, మళ్ళీ అంతలోనే సర్దుకు పోతున్నారు. తెగే దాకా లాగకుండా ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. ఒక విధంగా కోమటి రెడ్డి, రేవంత్ రెడ్డి మధ్య టామ్ అండ్ జెర్రీ ఫైట్ నడుస్తోంది. అయితే, ఇప్పటికిప్పుడు కాకపోయినా కోమటిరెడ్డి వెంకట రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కొనసాగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని, అదే సమయంలో ఆయన బీజేపీలో చేరే విషయంలోనూ ఇప్పటికిప్పుడు ఎలాంటి నిర్ణయం తీసుకోరని అంటున్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఆశిస్తున్న లేదా అంచనా వేస్తున్న విధంగా హంగ్ అసెంబ్లీ వచ్చి, కాంగ్రెస్, బీఆర్ఎస్ చేతులు కలిపితే కోమటి రెడ్డి కాంగ్రెస్ లో కొనసాగుతారు. మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అప్పుడు ఆయన కాంగ్రెస్ లో కొనసాగడమా, బీజేపీ తీర్థం పుచ్చుకోవడమా అనే విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు. ఈ నేపథ్యంలో కోమటి రెడ్డి పార్టీ మార్పుపై ఎన్నికలకు నెల ముందు మాట్లాడతా.. అంటూ చేసిన ప్రకటన సంచలనంగా మారింది

## జ్వరంతో బాధపడుతోన్న పిల్లలను బడులకు పంపొద్దు-మంత్రి రజని

**అమరావతి**

వైరల్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి రజని ఆదేశించారు. ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహించి, జ్వర బాధితులకు వైద్యం అందించాలన్నారు. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతోన్న పిల్లలను బడులకు పంపొద్దని పేరెంట్స్ కు సూచించారు. వారికి సెలవులు మంజూరు చేయాలని హెచ్ఎంలను ఆదేశించారు. మాస్కులు ధరించేలా ప్రజలకు సూచనలివ్వాలని అధికారులను ఆదేశించారు.

## ఎంట్రెన్స్ టెస్ట్ ల షెడ్యూల్ విడుదల

**విజయవాడ**

ఆంధ్రప్రదేశ్ లో పలు ప్రవేశ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యాయి. ఏపీఈఏపీసెట్ 2023 పరీక్షలకు సంబంధించి.. మే 15 నుంచి 18 వరకు ఇంజినీరింగ్, మే 22, 23 తేదీల్లో ఫార్మసీ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈనెల 11 నుంచి ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 5న నిర్వహించే ఈసెట్ కు మార్చి 10 నుంచి ఏప్రిల్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 24, 25న జరిగే ఐసెట్ కు దరఖాస్తులకు ఈనెల 20 నుంచి ఏప్రిల్ 19 వరకు గడువు ఇచ్చింది

## .యువకుడికి కత్తిపోట్లు

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో యువకుడిపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో దాడికి పాల్పడ్డారు. పట్టణంలోని శాంతినగర్ లో అర్ధరాత్రి యువకుడు మన్నాన్ (24)పై కత్తులు, మారణాయుధాలతో దాడి చేశారు. ఛాతి, వీపు, గొంతు, కాళ్లు చేతులపై కత్తులతో తీవ్రంగా దాడి చేయడంతో బాధితుడి పరిస్థితి ఆందోళనకరంగా మారింది. జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం బాధితుడి పరిస్థితి విషమంగా మారడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. పాత కక్షలు నేపథ్యంలోనే దాడి జరిగినట్లు బాధ్యత కుటుంబంలో ఆరోపిస్తున్నారు. ఘటన స్థలాన్ని జహీరాబాద్ పోలీసులు సందర్శించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్సీ కవిత లేఖ పై స్పందించిన ఈ డి

**హైదరాబాద్**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసు దేశవ్యాప్తంగా పొలిటికల్ గా పెను ప్రంకప నలు సృష్టించింది. తాజాగా ఈడి ఎమ్మెల్సీ కవితకు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాను 11వ తేదీన విచారణకు హాజరవుతున్నట్లు ఈడిని కోరుతూ బుధవారం లేఖ రాశారు. అయితే కవిత లేఖ పై ఈడి గురువారం ఉదయం స్పందించింది. కవిత విజ్ఞప్తి మేరకు ఈడి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈనెల 11వ తేదీ శనివారం రోజున విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.

## జగ్గయ్యపేట కేంద్రం గా గంజాయి అమ్మకాలు

**జగ్గయ్యపేట**

జగ్గయ్యపేట లో గంజాయి అమ్ముతున్న నల్గురు యువకులను పోలీసులు అరెస్ట్ చేసారు. హైదరాబాద్ నుండి గంజాయి కొనుగోలు చేసి జగ్గయ్యపేట కేంద్రం గా చుట్టుపక్కల గ్రామాలకు కోదాడ ప్రాంతాలకు అమ్ముతున్న ఐదుగురి పై కేసు నమోదు చేసారు. గంజాయి ని చిన్న చిన్న పొట్లాలలో కూర్చి అమ్ముతున్నట్లు గుర్తించారు. ముఠాలోని ఒకరు పరారీ లో ఉన్నాడు. అతన్ని త్వరలో పట్టుకుంటామంటున్నారు జగ్గయ్యపేట పోలీసులు. రోహిత్ గంజాయి అమ్మకాలలో ప్రధాన నిందితుడని, గంజాయి చైన్ లింక్ ను చెదిస్తామని అంటున్నారు. వీరందరూ గతం లోనూ గంజాయి అమ్మకం లో పలు కేసుల్లో నిందితులని పోలీసులు వెల్లడించారు.

## ఎదురుకాల్పుల్లో జవాన్లు, మావోయిస్టులకు గాయాలు

**సుక్మా**

చత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా అడవుల్లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య భారీ ఎదురుకాల్పులు జరిగాయి. ఘటనలో పలువురు మావోయిస్టులకు, జవాన్లకు గాయాలు అయ్యాయి. యాంటీ నక్సల్ ఆపరేషన్ లో భాగంగా 208 కోబ్రా, ఎస్టీఎఫ్ బలగాలు సెర్చింగ్ చేస్తుండగా మావోయిస్టు దళం తారసపడింది. గురువారం ఉదయం ఏడు గంటలకు డబ్బా మార్క్ నుండి సక్లేర్ వరకు కూంబింగ్ కు బలగాలు బయలుదేరాయి. మార్గమధ్యలో మావోయిస్టులు తారసపడడంతో ఇరువురు మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఎన్కౌంటర్లో ఇద్దరు కోబ్రా జవాన్లు గాయపడ్డారు. ఆరుగురు మావోయిస్టులు తీవ్ర గాయాల పాలైనట్లు సమాచారం. గాయాల పాలైన మావోయిస్టులు పారిపోయారు. ఘటన స్థలంలో భారీ మొత్తంలో పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ మావోయిస్టుల కోసం గాలింపులు జరుపుతున్నారు.

# భర్త నుంచి చోరి.. లవర్ దగ్గరకు వెళ్లేందుకు ప్లాన్

**ముంబై:**

పచ్చటి సంసారంలో నిప్పులు పోస్తున్నాయి అక్రమ సంబంధాలు. కలకాలం కలిసి మెలిసి జీవించాల్సి దంపతులు.. పక్క చూపుల కారణంగా ఏడబాటవుతున్నారు. ఈ అక్రమ సంబంధాల విషయంలో కొందరు ప్రాణాలు కోల్పోతుండగా.. మరికొందరు జైలుపాలవుతున్నారు. మొత్తంగా వారి పిల్లలు అనాథలుగా మారిపోతున్నారు. తాజాగా మహారాష్ట్రలో వెలుగు చూసిన అఫైర్స్‌కి సంబంధించిన షాకింగ్ న్యూస్ ఒకటి సంచలనం రేపుతోంది. ప్రియుడితో కలిపి పారిపోవడానికి భర్త నుంచి రూ. 8 లక్షల విలువైన బంగారం, నగదును అపహరించింది ఓ భార్య. కానీ, కథ అడ్డం తిరిగింది. పోలీసులకు అడ్డంగా దొరికిపోయింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. జ్యోతిరామ్ షెద్గే ? పాయల్ జ్యోతిరామ్ షెద్గే దంపతులు. వీరు మలాడ్ ప్రాంతంలో నివసిస్తున్నారు. అయితే, పాయల్‌కు మరో వ్యక్తితో ప్రేమలో పడింది. తన ప్రియుడితో వెళ్లిపోవాలనుకుంది. ఈ క్రమంలోనే.. తన భర్త సాంగ్లీ పర్యటనకు ప్లాన్ చేశాడు. అందుకోసం సిద్ధం కావాలని భార్యను ఆదేశించాడు. భర్త జ్యోతిరామ్ షెద్గే కారు కోసం బయటకు వెళ్లగా.. భార్య పాయల్ ఇంట్లో లగేజ్ సర్దిపెట్టింది. ఆ లగేజ్ తీసుకుని నేరుగా జ్యోతిరామ్ వద్దకు వెళ్లింది. అలా ఇద్దరూ కలిసి సాంగ్లీకి వెళ్లారు. ఇద్దరూ తిరిగి వచ్చేసరికి ఇంటి తలుపు గడియ పగులగొట్టి ఉంది. లాకర్‌లో పెట్టిన నగదుతో పాటు, రూ. 8 లక్షల విలువైన ఆభరణాలు కనిపించలేదు. దాంతో జ్యోతిరామ్ షెద్గే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. పోలీసుల విచారణలో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. భార్య పాయలే ఈ చోరీకి పాల్పడినట్లు తేల్చారు. చోరీ నగదు, నగలను తన ప్రియుడికి ఇచ్చిందని గుర్తించారు పోలీసులు. ఆ తరువాత పాయల్ తన ప్రియుడితో వెళ్లిపోవాలని డిసైడ్ అయ్యిందని గుర్తించారు పోలీసులు. ఈ క్రమంలోనే ఆమెపై అనుమానం రాకుండా, చాలా జాగ్రత్తలు తీసుకుందని తెలిపారు. మొత్తంగా పాయల్ మాస్టర్ ప్లాన్‌కు చెక్ పెట్టిన పోలీసులు.. ఆమెపై కేసు నమోదు చేశారు.

# నియోజకవర్గాల్లో ఎన్నికల వేడి

**హైదరాబాద్:**

కూకట్?పల్లి నియోజకవర్గంలో అసెంబ్లి ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. నియోజకవర్గం పరిధిలో బీఆర్ఎస్ నాయకులు?బూత్?స్థాయి సమావేశాలలో బీజేపీ నాయకులపై విరుచుకుపడుతుంటే, బీజేపీ నాయకులు కార్నర్ మీటింగ్?ల పేరుతో బీఆర్ఎస్ నాయకుపై కబ్జాలు, అవినీతి ఆరోపణల బాణాలు సందిస్తున్నారు. గత కొన్ని రోజులుగా కూకట్?పల్లి నియోజకవర్గంలో రాజకీయ వేడి పెరిగింది. నియోజకవర్గంలో అధికార పార్టీ బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు ఏర్పాటు చేసుకుంటున్న సమావేశాలలో పరస్పర ఆరోపణలతో రచ్చ జరుగుతుంది. కూకట్?పల్లిలోని చారిత్రక కట్టడం బీజేపీ కార్యాలయం ఆనుకుని ఉన్న కుతుబ్?షాహి కాలంలో కట్టిన ఐదు వందల ఏండ్ల చరిత్ర కలిగిన చారిత్రక కట్టడం కమాన్?ను బీజేపీ నాయకులు కబ్జా చేసి తమ సొంత జాగీరుల వాడుకుంటున్నారని, ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన కమాన్, దానికి ఆనుకున్న భూములు ప్రైవేటు ఆస్తులు ఎలా అవుతాయని బీఆర్ఎస్?నాయకులు ఆరోపిస్తున్నారు. రెండు రోజులుగా వాట్సాప్ వేదికగా పోస్టులు పెడుతూ ఆరోపణలు గుప్పిస్తున్నారు. అంతే కాకుండా ఈ మధ్య కూకట్?పల్లి నియోజకవర్గంలో ఆయా డివిజన్?లలో జరిగిన బూత్?స్థాయి కన్వీనర్?ల సమావేశాలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సైతం బీజేపీ నాయకులపై సవాల్?విసిరారు. కూకట్?పల్లి పరిధిలోని పలు చెరువుల సమీపంలో బీజేపీ నాయకులు భూమిని కబ్జాకు పాల్పడ్డారని ఆరోపించారు. దానికి కౌంటర్?గా బీజేపీ ఇన్?చార్జి మాధవరం కాంతారావు అసలు కూకట్?పల్లి నియోజకవర్గంలో అవినీతి రాజ్యమేలుతుందని, ఎక్కడ భూకబ్జాలు జరిగినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా, అక్రమాలు జరిగినా ఎమ్మెల్యే, ఎమ్మెల్యే అనుచరుల హస్తం ఉంటుందని ఆరోపించారు. ఎమ్మెల్యేకి తెలవకుండా నియోజకవర్గంలో అక్రమాలు జరుగుతున్నాయా అని ప్రశ్నించారు. ఒకవేళ బీజేపీ నాయకులు కబ్జాలకు పాల్పడి ఉంటే అధికారంలో ఉన్న మీరు ఎందుకు చర్యలు తీసుకోలేదో జవాబు చెప్పాలని ప్రశ్నించారు. ఏది ఏమైనా కూకట్?పల్లిలో రోజూ బీఆర్ఎస్, బీజేపీ నాయకుల పరస్పర మాటల యుద్ధం రాష్ట్రంలోలేని ఎన్నికల వేడిని కూకట్?పల్లిలో పుట్టిస్తుందనే చెప్పవచ్చు. కాగా రెండు పార్టీలు రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రోజూ సమావేశాలు నిర్వహిస్తూ ప్రజల మధ్యకు వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ నాయకులు తమదే హ్యాట్రిక్? విజయం అని ధీమా వ్యక్తం చేస్తుంటే, బీజేపీ నాయకులు మాత్రం రాష్ట్రంలో, దేశంలో బీజేపీ గాలి వీస్తుందని, రానున్న ఎన్నికలలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమాగా ఉన్నారు. ఏది ఏమైనా న్యాయ నిర్ణేతలు ఓటర్లు వారు ఎవరిని అందలం ఎక్కిస్తారు, ఎవరిని పాతాళంలోకి తోక్కేస్తారో వేచి చూడాలి.

# కమలం వైపే... పొంగులేటి చూపు

**ఖమ్మం:**



తెలంగాణ రాజకీయాలకు ఖమ్మం జిల్లా కేంద్ర బిందువుగా మారుతోందా? అంటే, అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. అధికార బీఆర్ఎస్ మొదలు కాంగ్రెస్, బీజేపీలతో పాటుగా, నిన్నమొన్న పుట్టిన వైఎస్సార్ టీపీ వరకు పార్టీలన్నీ ఖమ్మం జిల్లా పై జెండా ఎగరేసేందుకు పోటాపోటీగా వ్యూహాలు పన్నుతున్నాయి. పావులు కదుపుతున్నాయి. మరో వంక ఖమ్మం జిల్లా రాజకీయాలకు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర బిందువుగా మారారు. బీఆర్ఎస్ పార్టీ పై తిర్గుబాటు బావుటా ఎగరేసిన పొంగులేటిని తమ పార్టీలో చేర్చుకునేందుకు ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ, మరో వంక షర్మిల పార్టీ వైఎస్సార్ టీపీ పావులు కదుపుతున్నాయి. మరో వంక అన్ని పార్టీలలోని అసమ్మతిగళాలను ఉద్యమ నేపథ్యం ఉన్న నాయకులను ఏకం చేసి కేసీఆర్ వద్దనుకున్నతెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరిట పొంగులేటి, కొత్త ప్రాతీయ పార్టీ ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నారనే వార్త కొద్ది రోజులుగా బలంగా వినవస్తోంది. సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. రెండు రోజుల క్రితం పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఢిల్లీకి వెళ్లారు. నిజానికి రాజకీయ నాయకులు ఎవరైనా ఢిల్లీ వెళ్ళడం అంత పెద్ద వార్త కాదు. కానీ ఇప్పుడు పొంగులేటి ఢిల్లీ వెళ్ళడం వార్త మాత్రమే కాదు సంచలన వార్త అంటున్నారు పొంగులేటి రాజకీయ అడుగులను జాగ్రతగా గమనిస్తున్న రాజకీయ విశ్లేషకులు. టీఆర్ఎస్ పేరుతో నూతన పార్టీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న వార్తల నేపథ్యంలో చూస్తే పొంగులేటి ఆ పని మీదనే ఢిల్లీ వెళ్ళారని అనుకోవచ్చని కూడా అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉనికిని ప్రశ్నిస్తూ.. టీఆర్ఎస్ పార్టీ పేరుతో కొత్త పార్టీని ఏర్పాటు చేయబోతున్నట్టు ప్రచారం జరిగిన నేపథ్యంలో పొంగులేటి ఢిల్లీ యాత్ర మరింత ప్రాధాన్యత సంతరించుకుందని అంటున్నారు. నిజానికి పొంగులేటి తనంతట తానుగా ఢిల్లీ వెళ్లలేదనీ బీజేపీ హై కమాండ్ పిలుపు మేరకే ఆయన ఢిల్లీ వెళ్ళారని పొంగులేటి సన్నిహిత వర్గాలు చెపుతున్నాయి. నిజానికి, బీఆర్ఎస్ తో విభేదించి తిరుగుబాటు జెండా ఎగరేసినప్పటి నుంచి పొంగులేటి బీజేపీలోకి వెళుతున్నారనే ప్రచారం జోరుగా సాగింది. ముహూర్తాలు కూడా ఖరారయ్యాయి. ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరతారని, వైఎస్సార్ టీపీలో చేరుతున్నారని ఇలా చాలా చాలా ఊహాగానాలు, వ్యూహాగానాలూ వినిపించాయి. అయితే అదేదీ జరగలేదు, ఇంతలో సొంత పార్టీ ఆలోచన తెరపైకి రావడం ఆ వెంటనే, బీజేపీ ఆయన్ని ఢిల్లీకి పిలిపించుకోవడంతో మళ్ళీ మరోమారు, ఆయన నెక్ట్ స్టెప్ ఏమిటనే విషయంలో ఫ్రెష్ గా తాజా చర్చ మొదలైంది. వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చాటి అసెంబ్లీలో సీట్ల సంఖ్య పెంచుకోవాలని చూస్తున్న బీజేపి.. అందుకోసం ఖమ్మం జిల్లాలో జన బలం కలిగిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని చేజారిపోకుండా ఒడిసి పట్టుకోవాలని చూస్తున్నట్టు సమాచారం అందుతోంది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో బీజేపి అధిష్టానమే స్వయంగా రంగంలోకి దిగి చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. అందులో భాగంగానే బీజేపీ అధిష్టానం ఆహ్వానం మేరకే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఢిల్లీకి వెవెళ్ళినట్లు ప్రచారం జరుగుతోంది. ఇందుకు సంబంధించి ఢిల్లీ నుంచే ఒక స్పష్టమైన ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్టు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మద్దతుదారులు చెబుతున్నారు. రెండు మూడు నెలలుగా ఆత్మీయ సమ్మేళాల పేరిట ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని తొమ్మిది నియోజక వర్గాలతో పాటుగా ఆటు ఉమ్మడి వరంగల్ ఇటు కరీంనగర్ పై దృష్టి పెట్టి పావులు కదుపుతున్న పొంగులేటి, ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు? సొంత పార్టీ ఆలోచను వదిలేసి, బీఆర్ఎస్ ను ఓడించడమే లక్ష్యంగా బీజేపీలో చేరతారా? అనేది చూడవలసి ఉందని పరిశీలకులు అంటున్నారు.

## పాతబస్తీలో పరువు హత్య

**హైదరాబాద్**



నగరశివారంలోని బాలాపూర్ పోలీస్టేషన్ పరిధి వాదియే ఓమర్ కాలనిలో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. వాష్ రూమ్ కోసం బయటకు వచ్చిన యువకుని కత్తులతో దాడిచేసిన గుర్తుతెలియని దుండుగులు దారుణగా హతమార్చారు. హత్యకు సంబంధించిన వివరాలను డిసిపి సిహెచ్ శ్రీనివాస్ వెల్లడించారు. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన డెగావత్ పవణ్ అనే యువకుడు ఇంటర్ వరకు చదివాడు. చదువు అపేసిన అతను పని చేస్తూ ఉంటున్నాడు. అయితే గత అర్ధరాత్రి వాష్ రూమ్ కోసం బయటకు వచ్చిన పవణ్ ఎవరో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు అతనిపై కత్తులతో దాడికి తెగబడ్డారు. దీంతో అతను అరుపులు విన్న కుటుంబ సభ్యులు బయటకు వచ్చె లోపు ఇద్ధరు పరుగులు తీశారు. తీవ్రంగా గాయపడ్డ పవణ్ మృతి చెందాడు. దీంతో విషయం తెలుసుకున్న డిసిపి శ్రీనివాస్, ఎసిపి అంజయ్య తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని హత్యకు గల కారణాలనపై దర్యాప్తు చేపట్టారు. పవణ్ పై దాడి చేసిన వ్యక్తులు ఎవరు ఎందుకు దాడి చేశారు అనే కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. అయితే, మృతుడికి అదే ప్రాంతానికి చెందిన ఓ ముస్లిం అమ్మాయి తో పరిచయం అయి ప్రేమగా మారింది. ఈ విషయం తెలుసుకున్న అమ్మాయి బంధువులు అర్ధరాత్రి కత్తులతో నరికి చంపారని సమాచారం.

## మిక్స్ డ్ బియ్యం టెండర్, వేలం

**తిరుపతి**

తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు ఇతర అనుబంధ ఆలయాలకు హుండి ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన బియ్యంను మార్చి 25వ తేదీన టెండర్ మరియు వేలం వేయనున్నారు. ఇందులో మిక్స్ డ్ బియ్యం 11,640 కేజీలు టెండర్, వేలంలో ఉంచనున్నారు. ఆసక్తి ఉన్నవారు మార్చి 25వ తేదీలోపు కార్యనిర్వహణాధికారి, టీటీడీ పేరిట రూ.2,500/- డిడి తీసి సీల్డ్ టెండర్తోపాటు తిరుపతిలోని మార్కెటింగ్ విభాగం, జనరల్ మేనేజర్(వేలం) కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుంది. అదేరోజు సాయంత్రం టెండర్లను తెరవడం జరుగుతుంది.

## పని ప్రదేశాల్లో మహిలలపై వేధింపు చట్టం

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో "పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపుల చట్టం-2013" అమలు తీరు పై రాష్ట్ర మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ గురువారం సమీక్షించారు.

శాఖధిపతుల కార్యాలయాల్లో ఇప్పటికే ఏర్పాటు చేసిన ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీలను మరింత బలోపేతం చేయాలనే దిశగా సమీక్ష సమావేశం జరిగింది. పలు శాఖాధిపతుల కార్యాలయాల ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీల ప్రతినిధులు, అధికారులు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ సంచాలకులు బి ప్రకాష్ రెడ్డి, అధికారులు పలువురు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## టీటీడీకి బ్యాటరీ వాహనం విరాళం

**తిరుమల**

ఐడిబిఐ బ్యాంక్ చైర్మన్ రాకేష్ శర్మ గురువారం ఉదయం టీటీడీకి సుమారు రూ.7.67 లక్షల విలువైన 6-సీట్లు కలిగి బ్యాటరీతో నడిచే ఒక వాహనాన్ని విరాళంగా అందించారు. శ్రీవారి ఆలయం ముందు వాహనానికి పూజలు నిర్వహించిన అనంతరం ఐడిబిఐ బ్యాంక్ చైర్మన్ శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో రమేష్ బాబుకు బ్యాటరీ వాహనం తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ ప్రతినిధులు, తిరుమల డిఐ శ్రీ జానకిరామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫుడ్ కమిషన్ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి తనిఖీలు అధికారులు ఎవరు కక్కుర్తి పడవద్దు

**పల్నాడు**

ప్రభుత్వం నిర్వహిస్తున్నపిడియస్, అంగన్వాడీ, యండి.యం.సోషల్ వెల్ఫర్ హాస్టల్స్, పి ఎం .మాతృయోజన పథకం వంటి పథకాలు చిన్న చిన్న పొరపాట్లు జరుగుతున్నాయి. అధికారులు ఎవరు తప్పు చేసినా ఉపేక్షించం. చర్యలు తప్పనిసరిగా ఉంటాయని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. గురువారం అయన సత్తెనపల్లిలో పలు చోట్ల తనిఖీల చేసారు. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. పిడియస్ వ్యవస్థ పై పలు ఫిర్యాదులు రావడం జరిగింది ప్రజల దగ్గర నుంచి డబ్బులు అధికం గా వసులు చేస్తున్నారు. పేదలకు కడుపు నిండే కార్యక్రమాలలో తప్పులు చేయవద్దు. చిన్నారుల కోసం పేదల కోసం పోషక విలువలుగల ఫోర్టిఫైడ్ రైస్ ను ప్రభుత్వం అందిస్తుంది. అధికారులు ఎవరు తప్పు చేసిన తక్షణమే సస్పెండ్ చేస్తామని అన్నారు.

# ఏపీలో 18 లక్షల వ్యవసాయ మోటర్లు

**విజయవాడ:**

వ్యవసాయం మోటర్లకు స్మార్ట్ మీటర్లపై ఎలాంటి అపోహలు నమ్మవద్దన్నారు రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేత ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్. వాస్తవిక దృక్పథంతో, సాధ్యాసాధ్యాలను పరిశీలించిన తర్వాతే డిస్కంలు, ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు పెట్టాలని నిర్ణయించాయని స్పష్టం చేశారు. మంగళవారం విజయవాడ విద్యుత్ సౌధలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయానంద్ మాట్లాడుతూ రైతు ఎంత విద్యుత్ ను వినియోగిస్తున్నారు, దానికి ప్రభుత్వం నెలవారీగా ఎంత సబ్సిడీ ఇస్తోంది అనే అంశాలను పూర్తిస్థాయిలో రైతుకు తెలియజేసేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసుకున్న రైతులు నాణ్యమైన విద్యుత్ విషయంలో డిస్కంలను, అధికారులను ప్రశ్నించవచ్చన్నారు. ప్రభుత్వం ద్వారా పొందుతున్న రాయితీలను రైతులు తెలుసుకోవాలన్నదే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ క్రమంలోనే స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేయడంపై దుష్ప్రచారం చేయడం తగదన్నారు. రైతులను అనవసర ఆందోళనలకు, అయోమయానికి గురిచేయవద్దని కోరారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రకరకాల కార్యక్రమాలు చేపట్టిందని..అందులో భాగంగానే వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ఇప్పటికే పలుమార్లు వివరించామన్నారు. స్మార్ట్ మీటర్ల స్థానంలో ఐఆర్ మీటర్లు, డీటీ మీటర్లు, ఫీడర్ మీటర్లు ఎందుకు పెట్టకూడదనే ప్రశ్నలకు గతంలోనే సమాధానం చెప్పడం జరిగిందన్నారు. ఒక మోటార్ కు మీటర్ బిగించడం ద్వారా రైతు ఎంత విద్యుత్ వినియోగిస్తున్నాడనేది కచ్చితంగా తెలుస్తుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు టెండర్ డాక్యుమెంట్ ను న్యాయసమీక్షకు పంపించి అక్కడ నుంచి అనుమతి వచ్చాక మాత్రమే టెండర్లను ఖరారు చేయడం జరిగిందన్నారు. స్మార్ట్ మీటర్లు, అలైడ్ మెటీరియల్స్ కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి దాదాపు రూ.1,600 కోట్లకు పైగా గ్రాంటు కూడా వస్తుందన్నారు. రైతుల ప్రాణరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుని మీటర్ల ఏర్పాటులో అవసరమైన అలైడ్ మెటీరియల్ ఉపయోగించడం జరుగుతుందన్నారు.ఇప్పటికే శ్రీకాకుళం జిల్లాలో చేపట్టిన పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయిన విషయాన్ని విజయానంద్ గుర్తుచేశారు. ప్రయాస్ ఎనర్జీ గ్రూప్ రిపోర్టు లెక్కలు ఏడాదిన్నర క్రిందటివని అయితే తాము చెబుతున్న లెక్కలు తాజా అధికారిక లెక్కలన్నారు. 2023 ఫిబ్రవరి నాటికి శ్రీకాకుళం జిల్లాలో పెట్టిన ఐఆర్ మీటర్లలో 83.16 శాతం పని చేస్తున్నాయని, వీటి ద్వారా మాత్రమే లైవ్ రీడింగ్ తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాదిన్నరలో ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. పైలట్ ప్రాజెక్టు క్రింద శ్రీకాకుళం జిల్లాలో పెట్టిన మొత్తం 29 వేల కనెక్షన్లలో కేవలం 6.6 శాతం మాత్రమే ఆగిపోయిన, కాలిపోయిన మీటర్లు ఉన్నాయని చెప్పారు. పీఈజీ డేటా సరిగా లేదని ప్రభుత్వ అఫీషియల్ డేటాతో లెక్కించి చూస్తే రెండున్నర సంవత్సరాలలో పేబ్యాక్ పీరియడ్ వస్తుందన్నారు. సగటు విద్యుత్ కొనుగోలు ధరను ప్రయాస్ ఎనర్జీ గ్రూప్ ఒక యూనిట్‌కి రూ.4.20 పైసలుగా తీసుకుని లెక్కించడం వల్లే గణాంకాలు సరిగా లేవన్నారు. వాస్తవానికి సగటు సరఫరా ఖర్చు ఒక యూనిట్‌కి రూ.6.98 పైసలు పేర్కొన్నారు. ఈ రూ.6.98 పైసలను రెగ్యులేటరీనే నిర్ణయించింది తప్ప తాము కాదని స్పష్టం చేశారు. ప్రభుత్వం కూడా సగటు సరఫరా ఖర్చును ఆధారంగా చేసుకునే డిస్కంలకు సబ్సిడీ ఇస్తుందన్నారు. డీటీఆర్‌కు మీటర్ పెట్టడం వల్ల అన్నింటికి సంబంధించి విద్యుత్ ఖర్చు తెలుస్తుంది.. తప్ప రైతు ఎంత విద్యుత్ ఖర్చు చేశాడు అనేది తెలియదన్నారు. ఫీడర్‌కు లింకుగా 120 నుంచి 200 విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఉంటాయని వీటికి రెండేసి కనెక్షన్లు ఉంటాయన్నారుడీటీఆర్, ఫీడర్, డివిజన్, డిస్కం స్థాయిల్లో ఏ మీటర్ ద్వారా ఎంత విద్యుత్ వినియోగం అవుతుందో తెలుసుకోవచ్చన్నారు. రైతుకు తను ఎంత మేర విద్యుత్ వినియోగం చేశారనేది తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎంత సబ్సిడీ అందుతుందో తెలుసుకోవచ్చన్నారు. ఏ మీటర్ ఎందుకు పనిచేయడం లేదో తక్షణమే తెలుసుకొని వెంటనే చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. దీన్ని ఏ విధంగా నియంత్రించాలనేది ట్రాన్స్ కో స్థాయిలో, స్టేట్ లో డిస్పాచ్ సెంటర్ స్థాయిలో ఎప్పటికప్పుడు విద్యుత్ పరిస్థితిని అంచనా వేసుకోవచ్చనని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశామన్నారు. స్మార్ట్ మీటర్ల వినియోగం వల్ల అందుబాటులో ఉన్న విద్యుత్ ఎంతుందో తెలుస్తుందని చెప్పుకొచ్చారు. ఫలితంగా మార్కెట్ లో మనం విద్యుత్ ను అమ్మాలన్నా, కొనాలన్నా మార్గం సులువవుతుందన్నారు. అదే విధంగా స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రతి 15 నిమిషాలకోసారి డేటా వస్తుందని, మనం ఎక్కడి నుండైనా మీటర్ ను ఆఫ్, ఆన్ చేసే అవకాశం ఉంటుందన్నారు. మీటర్లు ఎంత విద్యుత్ ను వినియోగిస్తున్నాయి? ఏ రకమైన లోడ్ తీసుకుంటున్నాయి? ఎప్పటికప్పుడు చూసుకొని ట్రాన్స్ కో గానీ, స్టేట్ లో డిస్పాచ్ సెంటర్ గానీ విద్యుత్ కొనుగోలును బ్యాలెన్స్ చేసుకోవచ్చన్నారు. విద్యుత్ ను ఆదా చేసుకునేందుకు ఇదొక అవకాశంగా భావించాలన్నారు.

# టీఆర్ఎస్ లో మహిళలకు సముచిత స్థానం

**కమాన్ పూర్**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా యావత్ మహిళా లోకానికి రామగిరి ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో మహిళలందరికీ సముచిత గౌరవం సముచిత గౌరవం లభిస్తుందన్నారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో ఉండడం మనందరికీ గర్వకారణం అన్నారు. ఇటీవల కాలంలో స్థానిక నాయకత్వం మహిళా ప్రజా ప్రతినిధి అని కూడా చూడకుండా మమ్మల్ని అవమానపరిచినా సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ సైనికురాలుగా పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతామని చెప్పారు. అదేవిధంగా మాకు నైతిక స్థైర్యాన్ని అందించినటువంటి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాళ్ళకు, మిగతా నాయకులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ కవిత మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం గలమెత్తి ఢిల్లీలో నిరసన సైతం చేయనున్న నేపథ్యంలో యావత్ మహిళా లోకం అంతా కవిత కి మద్దతుగా నిలబడాలని కోరారు. భవిష్యత్తులో మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం పెరగనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీలో మహిళలు పెద్ద సంఖ్యలో చేరాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ భవిష్యత్తులో కేంద్రంలో సైతం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజ్యాధికారంలో మహిళల పాత్ర భవిష్యత్తులో కీలకం కాబోతుంది కాబట్టి మహిళలంతా రాజకీయంగా ఎన్ని అణచివేతలకు గురైనా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# లోకేష్ ను కలిసిన వాల్మీకి కుల ప్రతినిధులు

**మదనపల్లె**

పూలవాండ్లపల్లిలో గురువారం నాడు టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను రాష్ట్ర వాల్మీకి సంఘ ప్రతినిధులు కలిసి సమస్యలు విన్నవించారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి. వాల్మీకి జయంతి రోజును సెలవుదినంగా ప్రకటించాలి. వాల్మీకి మహర్షి చరిత్రను పాఠ్యాంశాలుగా చేర్చాలి.
వాల్మీకి కార్పొరేషన్ ద్వారా ప్రతిఏటా రూ.10వేల కోట్లు కేటాయించాలి. ఉద్యోగపరంగా రాష్ట్రప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి. కులవృత్తిలేని వాల్మీకి జాతి యువతకు పక్కరాష్ట్రాలకు వలస వెళ్లకుండా స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయాలి. జనాభా దామాషా ప్రకారం ఎంపి, ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి. ప్రతి నియోజకవర్గంలో వాల్మీకి భవనాల నిర్మాణానికి రూ.5కోట్లు మంజూరు చేయాలని కోరారు. నారా లోకేష్ మాట్లాడుతూ వాల్మీకి, బోయలకు రాజకీయంగా పెద్దపీట వేసింది తెలుగుదేశం పార్టీనే. ఈ సామాజికవర్గానికి చెందిన కాల్వ శ్రీనివాసులుకు మంత్రి, ఎంపిగా అవకాశం కల్పించాం. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బిసి కులాల వారందరినీ మోసగించాడు. 2016లో ఆంధ్రప్రదేశ్లో వాల్మీకి/ బోయల స్థితిగతులపై సమగ్ర అధ్యయనం చేసేందుకు ప్రొఫెసర్ సత్యపాల్ ఆధ్వర్యంలో కమిటీ వేశాం. ఈ కమిటీ నివేదిక ప్రకారం 15 డిసెంబర్ 2017 న భారత ప్రభుత్వానికి బోయలను ఎస్టీలో చేర్చాలని గతంలో కేంద్రానికి లేఖ కూడా రాశాం. టిడిపి అధికారంలోకి వచ్చాక సత్యపాల్ కమిటీ నివేదికను అధ్యయనం చేసి వాల్మీకి/బోయ సోదరులకు న్యాయం చేస్తాం.
టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషిచేస్తామని అన్నారు

# స్కిల్ డెవలప్ మెంట్ కేసులో కొత్త పేర్లు

**విజయవాడ:**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ అర్జా శ్రీకాంత్‌కు నోటీసులిచ్చేందుకు ఏపీ సిఐడి సిద్ధమవుతోంది. గత కొన్నేళ్లుగా స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవహారంలో భారీగా అక్రమాలు జరిగాయనే ఆరోపణలతో ప్రభుత్వం దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో త్వరలో మరికొందరికి నోటీసులు, కీలక వ్యక్తుల అరెస్ట్‌లకు సిఐడి సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ పేరుతో భారీగా అక్రమాలు జరిగాయని సిఐడి ఆరోపిస్తోంది. అప్పటి సీమెన్స్ ఇండియా హెడ్‌గా ఉన్న సుమన్ బోస్ సహకారంతో అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో ఏపీ సీఐడీ అధికారులకు గ్లోబల్ సీమెన్స్ సంస్థ ఆధారాలను అందజేసింది.దాదాపు రూ. 240 కోట్లు షెల్ కంపెనీలకు మళ్లించినట్టు సిఐడి గుర్తించింది. ఏపీ స్కిల్‌డెవలప్‌మెంట్ కుంభకోణం కేసు కీలక మలుపు తిరగబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. వందల కోట్ల అక్రమాలకు సంబంధించిన స్కామ్‌లో కీలకమైన వ్యక్తుల అరెస్టులకు రంగం సిద్ధమవుతోంది. ఈ కేసులో సీఐడీ విచారణలో మరిన్ని ఆధారాలు వెలుగు చూశాయి. త్వరలోనే మరి కొంతమందికి నోటీసులు ఇవ్వడంతోపాటు కీలక వ్యక్తుల అరెస్ట్‌లకు సీఐడీ సన్నద్ధం అవుతోందని తెలుస్తోంది. స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా పనిచేసిన అర్జా శ్రీకాంత్‌కు నోటీసులు జారీ చేసేందుకు సీఐడీ సిద్ధమవుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థలో వెలుగులోకి వచ్చిన ఈ కుంభకోణంలో చంద్రబాబుతో పాటు ఆయన బినామీల పాత్ర ఉందని అధికార పార్టీ చాలాకాలంగా ఆరోపిస్తోంది.చంద్రబాబు హయాంలో రాష్ట్రంలో యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తామంటూ రూ.3300 కోట్లకు సీమెన్స్ సంస్థ - డిజైన్‌టెక్ సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. ఇందులో ప్రభుత్వం 10శాతం నిధులు, మిగిలిన 90 శాతం సీమెన్స్ సంస్థ చెల్లించేలా ఒప్పందం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున 10శాతం వాటాగా జీఎస్టీతో కలిపి రూ.370 కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించింది. ప్రభుత్వం చెల్లించిన రూ.370 కోట్లలో రూ.240 కోట్ల రూపాయలను సీమెన్స్ సంస్థ పేరుతో కాకుండా డిజైన్‌టెక్ సంస్థకు బదలాయించారు మరోవైపు ఈ కుంభకోణానికి తమకు ఎలాంటి సంబంధంలేదని గ్లోబల్ సీమెన్స్ సంస్థ ప్రకటించింది. తమ సంస్థ పేరుతో తమ ఉద్యోగులే అక్రమాలకు పాల్పడినట్టు తమ ఇంటర్నల్ ఆడిట్‌లో గుర్తించినట్టు సీమెన్స్ సంస్థ సీఐడీ అధికారులకు ఆధారాలు సమర్పించింది.రాష్ట్ర ప్రభుత్వం కట్టిన రూ. 370 కోట్లలో రూ.240 కోట్లను వేర్వేరు షెల్ కంపెనీలకు మళ్లించినట్టు సీఐడీ అధికారులు నిగ్గుతేల్చారు. ఎలైట్ కంప్యూటర్స్, స్కిల్లర్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, నాలెడ్జ్ పోడియం, ఈటీఏ- గ్రీన్స్, కేడన్స్ పార్టనర్ తదితర కంపెనీలకు నిధులు మళ్లించారు. నాడు సీమెన్స్ సంస్థ ఇండియా హెడ్‌గా ఉన్న సుమన్ బోస్, డిజైన్‌టెక్ సంస్థ ఎండీగా ఉన్న వికాస్ కన్వికర్ ద్వారా కుంభకోణం నడిపించినట్టు సీఐడీ విచారణలో వెలుగుచూసింది. నిజానికి రూ.3300 కోట్ల ప్రాజెక్టుగా ఎంఓయూ చేసుకున్న చంద్రబాబు ప్రభుత్వం.. జీవోలో మాత్రం రూ.3300 కోట్ల ప్రస్తావనను తొలగించింది. చివరకు రూ.240 కోట్ల రూపాయలను షెల్ కంపెనీల ద్వారా మళ్లించేశారని ఆరోపిస్తోంది.ఈ కుంభకోణం 2016- 2018 మధ్య జరిగింది. దీనిపై గతంలోనే ఏసీబీకి పలువురు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటిప్రభుత్వం ఒప్పందానికి సంబంధించిన అసలు ఫైళ్లను మాయం చేశారనే ఆరోపణలు ఉన్నాయి. అధికారులను మేనేజ్ చేసే సమయంలో.. కేంద్రం ప్రభుత్వ జీఎస్టీ అధికారుల దర్యాప్తులో అసలు కుట్ర బయట పడింది. దీంతో ఈ స్కామ్‌పై కేంద్రం ఆదాయపుపన్ను శాఖ కూడా ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ వ్యవహారంపై అప్పటికే విచారణ జరుపుతున్న రాష్ట్ర సీఐడీ అధికారులు ఈ సంస్థలన్నింటితో సీఐడీ అధికారులు కో-ఆర్డినేట్ చేకుని విచారణ జరిపారు.మరోవైపు గ్లోబల్ సంస్థ సీమెన్స్ ఇంటర్నెల్ టీంకూడా తమ కంపెనీ పేరుమీద మోసాలకు పాల్పడ్డారని.. తమకు ఎలాంటి సంబంధం లేదని పూర్తి ఆధారాలను సీఐడీకి అందజేసింది. ఈ కుంభకోణానికి సహకరించిన ఆనాటి అధికారులు కూడా కోర్టుకు ముందుకు వచ్చి స్టేట్‌మెంట్లు ఇచ్చారు. ఈ మేరకు త్వరలోనే స్కిల్‌డెవలప్మెంట్ కుంభకోణంలో పెద్దస్థాయిలో అరెస్టులకు సీఐడీ సిద్ధం అవుతోందని తెలుస్తోంది.మరోవైపు స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో తనకు సంబంధం లేదని మాజీ ఎండి అర్జా శ్రీకాంత్ స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండిగా మార్చి 2019లో జాయిన్ అయ్యానని చెప్పారు. సీమెన్స్ వ్యవహారంజరిగిన 2014 - 2017 మధ్య కాలంలో తాను ఏపీ భవన్‌లో కమిషనర్ గా విధుల్లో ఉన్నానని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వంలో సిఐడి అధికారులు తనను వివరాలు అడిగారని వివరించారు. సీమెన్స్ విభాగానికి చెందిన అన్ని వివరాలు క్రోడీకరించి సిఐడి వారికి అంద చేశానని స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండీ హోదాలో 2019 మార్చికి ముందు టైంలో వ్యవహారాలపై విచారణ చేసి నివేదిక ఇచ్చానని వెల్లడించారు.

# కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్

## 43 మంది విద్యార్థినీలకు అస్వస్థత

## ఏరియా ఆసుపత్రికి తరలింపు

**మహబూబాబాద్**

మహబూబాబాద్ జిల్లా కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. 43 మంది విద్యార్థినీలకు అస్వస్థతకు గురికాగా వారందరిని ఏరియా ఆసుపత్రికి తరలించారు. బుధవారం రాత్రి నుంచే విద్యార్థునిలు అస్వస్థతతో బాధపడ్డారు. అయినా, విషయం బయటకు పొక్కకుండా డాక్టర్ల ను కస్తూర్బా పాఠశాల లోనే పిలిచి సీక్రెట్ గా వైద్యం అందించే ప్రయత్నం అధికారులు చేసారు. సమాచారం బయటకు రావడంతో హుటాహుటిన రెండు కార్లలో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కొంత మంది విద్యార్థినీలు కడుపు నొప్పి భరించలేక అవస్థలు పడుతున్నారు. మరి కొంత మంది విద్యార్థినీలకు వెంటిలేటర్ మీద శ్వాస అందిస్తున్న పరిస్థితి నెలకొంది. ఇంత జరిగినా విద్యార్థినీల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వలేదని సమాచారం. ఈ సంఘటన పై పలు విద్యార్థి సంఘాలు భగ్గుమంటున్నాయి. చికిత్స పొందుతున్న విద్యార్థులను ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు,మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ పరామర్శించారు.

# లెక్కచెప్పాలని ఉప సర్పంచ్ కి విజ్ఞప్తి చేసిన విడిసి

**జగిత్యాల,**

నూతనంగా బాధ్యతలు చేపట్టిన బుగ్గారం ఉప సర్పంచ్ నగునూరి రామకృష్ణ కు గ్రామ అభివృద్ధి కమిటీ పక్షాన గురువారం ఒక ఉత్తరం అందజేశారు.గ్రామపంచాయతీ లో బ్యాంక్ ఖాతాల నుండి డ్రా చేసిన రెండు కోట్ల ఆరు లక్షల ఇరవై ఐదు వేల ఒకవంద ఎనిమిది రూపాయల లెక్క ప్రజలకు చెప్పాలని వారు విజ్ఞప్తి చేశారు. గత మూడు ఏండ్లుగా ఎన్ని పిర్యాదులు చేసినా అధికారులు లెక్కలు తేల్చడం లేదన్నారు. మీరైనా వాటిని బయటికి తీసి ప్రజల సొమ్ము కాపాడాలని ఉపసర్పంచ్ ను కోరారు. ఇట్టి డబ్బులతో బుగ్గారం గ్రామంలో ఎక్కడెక్కడ ఏ ఏ పనులు చేశారో గ్రామ ప్రజలకు పూర్తి వివరంగా ఆధారాలతో సహా చూపెట్టాలని కోరారు. మీరు కూడా అలాంటి



పొరపాట్లు చేసి కేసుల పాలు, ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడం జరుగొద్దని ఉప సర్పంచ్ రామకృష్ణ కు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నక్క చంద్రమౌళి, కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి, విడిసి సభ్యులు కప్పల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో శ్రీ కోదండరామస్వామిబ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

### ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించిన టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి, జిల్లా కలెక్టర్ విజయరామరాజు

**బద్వేలు**

టీటీడీ లోని అన్ని విభాగాలు, జిల్లా యంత్రాంగం, పోలీసులు సమష్టి కృషి చేసి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామిబ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి అధికారులను కోరారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై వై ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ విజయరామరాజు, జిల్లా ఎస్ పి అన్బురాజన్, జిల్లా యంత్రాంగంతో గురువారం ఒంటిమిట్ట లో ఈవో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, గతంలో జరిగిన లోటుపాట్లను సవరించుకుని శ్రీ సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. టీటీడీ అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుని బ్రహ్మోత్సవ ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ నెల 16వ తేదీ మరోసారి పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నట్లు ఈవో వివరించారు.
మార్చి 30వ తేదీ శ్రీరామనవమితో స్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. ఏప్రిల్ 3వ తేదీ హనుమంత వాహనం, ఏప్రిల్ 4వ తేదీ గరుడవాహనం, ఏప్రిల్ 5వ తేదీ సీతారాముల కల్యాణాన్ని అత్యంత అద్భుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారని తెలిపారు. ఏప్రిల్ 6న రథోత్సవము, ఏప్రిల్ 7న చక్రస్నానం, ఏప్రిల్ 8న పుష్పయాగము జరుగుతాయని చెప్పారు. వై ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ శ్రీ విజయరామరాజు మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా శ్రీ సీతారాముల కల్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా భద్రత, పార్కింగ్, అన్నప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు, హెల్ప్ డెస్క్ లు, సైన్ బోర్డులు, పారిశుధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టం విభాగాలు ఈ నెల 16వ తేదీ లోపు తమ కార్యాచరణ ప్రణాళికలను అందించాలన్నారు.
అో టీడీ ఈవో, వై ఎస్ ఆర్ జిల్లా కలెక్టర్ తో కలిసి శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో వీర బ్రహ్మం, వై ఎస్ ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ , ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు ఉచిత భోజన సదుపాయం

**పత్తికొండ**

పత్తికొండ పట్టణంలో గల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ప్రతి నెల 9వ తేదీ గర్భిణీలకు ఉచిత స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తారు. మహిళ గర్భిణీలతో పాటు వారి సహాయకులు కూడా భారీ సంఖ్యలో తరలి వస్తారు. పోచిమి రెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతినెల పరీక్షల కొరకు వచ్చే గర్భిణీలకు వారి సహాయకులకు ఉచిత భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నారు. అదేవిధంగా ఈరోజు 9వ తేదీ గురువారం పోచం రెడ్డి సేవాదళ్ ఆధ్వర్యంలో గర్భిణీలకు వారి సహాయకులకు ఉచిత భోజన సదుపాయం కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సుజాత, హెడ్ నర్స్ విజయలక్ష్మి ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో గర్భిణీలు వారి సహాయకులు, వార్డు మెంబర్లు, ఎంపీటీసీలు, పోచిమిరెడ్డి సేవాదళ్ సభ్యులు, పాల్గొన్నారు

ప్రజా తపన
prajathapana.com
News that matters

## గర్భిణి మృతి.. బంధువుల అందోళన

**మదనపల్లె**

ప్రపంచ మహిళా దినోత్సవం రోజున జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భస్థ శిశువు, గర్భిణి మృతి చెందిన విషాద సంఘటన చోటు చేసుకుంది. డాక్టర్ పర్యవేక్షణ లేకపోవడంతో గర్భిణీ మృతి చెంది ఉంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే మదనపల్లె పట్టణం ఎన్వీఆర్ లేవౌట్ నందు కాపురముంటున్న నజీర్ బాషా భార్య రుక్సానా మూడవ సారి గర్భం దాల్చింది. ఏఎన్ఎం, ఆశావర్కర్, అంగన్వాడీ కార్యకర్త ఆమెకు మొదటి నుండి అన్ని పరీక్షలు చేయిస్తూ వచ్చారు. ఈ క్రమంలో బిపి ఎక్కువగా ఉండటంతో ఈ నెల ఒకటవ తేదీన తిరుపతికి రెఫర్ చేశారు. అక్కడ పరీక్షలు నిర్వహించిన వైద్యులు అడ్మిట్ కావాలని సూచించినా చూసుకునే వారు లేకపోవడంతో తిరిగి మదనపల్లె సమీపంలోని తురకపల్లిలోని అమ్మగారి ఇంటికి చేరుకుంది. మంగళవారం రాత్రి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆటోలో ఆమెను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఇక్కడ పరీక్షించిన వైద్య సిబ్బంది గర్భంలో శిశువు మృతి చెందినట్లు గుర్తించి, ప్రసవం చేశారు. ప్రసవం జరిగిన కొన్ని గంటలకే రుక్సానా కూడా మృతి చెందింది. ప్రసవం జరిగిన సమయంలో లేదా ప్రసవం అయ్యాక గైనకాలజిస్టు పర్యవేక్షణ ఉండి ఉంటే ఇలా జరిగే అవకాశం కొంత వరకు ఉండేది కాదని కొందరు అభిప్రాయపడుతున్నారు. మృతురాలికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. సాధారణంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు జరిగే సమయంలో గైనాకాలజిస్టు యొక్క పర్యవేక్షణ ఉండాల్సి ఉంటుంది. అయితే మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ కాన్పులకు సంబంధించి గైనాకాలజిస్టు డాక్టర్ల పర్యవేక్షణ ఏమాత్రం ఉండదని, కేవలం అక్కడి నర్సులు చేస్తారనే ఆరోపణలు ముందు నుండే వినిపిస్తున్నాయి. నేడు జరిగిన ఈ సంఘటనకు సంబంధించి కూడా గైనాకాలజిస్టు పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలా జరిగి ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారానికి టీజీ భరత్

**కర్నూల్**

పట్టభద్రుల ఎం.ఎల్.సి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి మద్దతుగా ఈ రోజు ఉదయం కర్నూలు పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు కర్నూలు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ ఇంచార్జి టి.జి.భరత్ తో కలిసి సిల్వర్ జుబిలీ కలాశాల గ్రౌండ్ నందు వాకింగ్ వచ్చిన పట్టభద్రులను కలిసి తెలుగుదేశంపార్టీ బలపరచిన ఎం.ఎల్.సి అభ్యర్థి భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి కి తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా వేసి గెలిపించాలని అభ్యర్థించడం జరిగింది. కార్యక్రమంలో సోమిశెట్టి నవీన్, గున్నా మార్క్ మొదలగు వారు పాల్గొన్నారు

## చంద్రన్న సంక్షేమ ముద్రలు చెరపలేవు జగన్

**పీలేరు**

చంద్రన్న ముఖ్యమంత్రిగా చేసిన సంక్షేమాన్ని చెరిపేయలేవు, సాధించిన ప్రగతిని ధ్వంసం చేయలేవు జగన్ మోహన్ రెడ్డి. పథకాలు రద్దు చేయగలవు కానీ వాటి ఫలాలు రద్దు చేయలేవని టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు.

కానుకలు ఆపేస్తావు, వాటి గుర్తులు చెరిపేయలేవు. నిర్మాణాలను ధ్వంసం చేస్తావు,సాధించిన ప్రగతిని ఏం చేయలేవు. దీనికి నిదర్శనమే ఈ అవ్వ చేతిలో చంద్రన్న అందించిన సంక్రాంతి కానుక సంచి. పీలేరు నియోజకవర్గం వాయల్పాడు మార్కెట్ మీదుగా నడిచి వెళ్తున్నప్పుడు మార్కెట్లో సరుకులు కొనుక్కుని వెళ్తున్న అవ్వ కనపడింది. టిడిపి ప్రభుత్వ హయాంలో సంక్రాంతి సందర్భంగా చంద్రన్న ఇచ్చిన కానుకల సంచి అని అవ్వ చెప్పింది. చంద్రన్న సంక్షేమం ముద్ర ఎంతగా చెరిపేయాలన్నా చెరిగిపోదు జగన్! ఆ పథకాలు ఆపేయడం, కానుకలు రద్దు చేయడం, రంగులు వేసుకుని పైశాచిక ఆనందం పొందడం అవసరమా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు.

## కర్నూలులో దారుణం..

**జాతరలో అందరూ చూస్తుండగానే అల్లుడిని నరికి చంపిన మామ**

**పి.కోటకొండలో పట్టపగలే ఘటన**

**ఇద్దరి మధ్య గత కొంతకాలంగా గొడవలు**

**అల్లుడి హత్యకు ముందే పథకం**

**పోలీసుల బందోబస్తు ఉన్నప్పటికీ దారుణం**

**కర్నూలు**

జిల్లాలో దారుణం జరిగింది. జాతరకొచ్చిన అల్లుడిని అందరూ చూస్తుండగానే మామ కత్తితో నరికి చంపాడు. దేవనకొండ మండలం పి.కోటకొండలో పట్టపగలే జరిగిన ఈ ఘటనతో జాతరకొచ్చిన వారు భయభ్రాంతులకు గురయ్యారు. గ్రామానికి చెందిన లింగమయ్య, అతడి అల్లుడు సూర్యప్రకాశ్ (23) మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో నిన్న జాతరకొచ్చిన అల్లుడిపై లింగమయ్య కత్తులతో దాడిచేశాడు. అల్లుడి హత్యకు ముందే ప్లాన్ చేసుకున్న లింగమయ్య కత్తులతోనే జాతరకొచ్చాడు.బందోబస్తు ఉన్నప్పటికీ..జాతరలో సూర్యప్రకాశ్ కనిపించగానే లింగమయ్య ఒక్కసారిగా కత్తులతో విరుచుకుపడ్డాడు. అందరూ చూస్తుండగానే అతడిపై దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సూర్యప్రకాశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. జాతర కోసం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ ఈ ఘటన జరగడం గమనార్హం. కేసు నమోదు చేసుకున్న పోలీసులు లింగమయ్యను అరెస్ట్ చేసినట్టు తెలుస్తోంది.

# వైద్యులు,ఆసుపత్రుల పై దాడులు చేస్తే కఠిన చర్యలు

**రాష్ట డి జి పి రాజేంద్ర నాథ్ రెడ్డి**



**విజయవాడ**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రవి కృష్ణ, ప్రధాకార్యదర్శి డాక్టర్ ఫణిధర్,కోశాధికారి డాక్టర్ రవీంద్ర నాథ్ లు రాష్ట్ర డిజిపి రాజేంద్ర నాథ్ రెడ్డిని మంగళగిరి కార్యాలయంలో కలిసి రాష్ట్రంలో వైద్యులు, ఆసుపత్రుల పై దాడులు జరగ కుండా, 2008 లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి తెచ్చిన ఆంధ్ర ప్రదేశ్ వైద్య రక్షణ చట్టం కింద రక్షణ కల్పించాలని, ఈ చట్టం గురించి రాష్ట్రంలోని అన్ని పోలీస్ స్టేషన్ లకు తెలుపుతూ సర్క్యులర్ జారీ చేయాలని చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ ప్రస్తుతం రాష్ట్రంలో అటువంటి సంఘటనలు ఇటీవలి కాలంలో జరగలేదని, అవసరమైనపుడు వైద్యులు, ఆసుపత్రుల పై భౌతిక దాడులు జరగకుండా తక్షణం రక్షణ కల్పిస్తామని, దాడులు జరిగితే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వెంటనే ప్రస్తుతం ఉన్న చట్టం వివరాలను అన్ని జిల్లాల పోలీస్ అధికారులకు పంపించి , వైద్యులు , ఆసుపత్రుల పై దాడులు జరిగిన పక్షంలో ఈ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అదే విధంగా ఆసుపత్రిలో రోగులు మరణించిన సందర్భాలలో రోగుల బంధువులు ఫిర్యాదు చేసినప్పుడు, వైద్యుల పై కేసులు నమోదు చేసే సమయములో సుప్రీమ్ కోర్ట్ తీర్పులు పరిగణ లోకి తీసుకోవాలని, ముగ్గురు సభ్యుల వైద్య నిపుణుల కమిటీ ప్రాథమిక నివేదిక ఆధారంగా కేసుల నమోదు చేయాలని, వైద్యుల ను అరెస్ట్ చేయకుండా సుప్రీమ్ కోర్ట్ ఆదేశాలను అనుసరించాలని ఐ ఎం ఎ నాయకులు చేసిన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వైద్యులు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు తక్షణ వైద్యం అందించి తమ వంతు ప్రయత్న లోపం లేకుండా నిర్భయంగా తమ వైద్యం అందించాలని కోరారు.

ఐ ఎం ఎ మహిళా విభాగాలు రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో మహిళలు, కౌమార బాలికల కోసం వైద్య శిబిరాలు, ఆరోగ్య అవగాహన సదస్సులు, రక్త హీనత నివారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, స్థానిక పోలీస్ శాఖ సమన్వయంతో మరింత విస్తృతంగా చేయడానికి అవకాశం వుంటుందని చేసిన విజ్ఞప్తి మేరకు డిజిపి ఇటువంటి సేవా కార్యక్రమాలకు పోలీస్ శాఖ తప్పని సరిగా సహకారం అందిస్తుందని తెలిపారు. ఐ ఎం ఎ నాయకులు తమ విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించి నందుకు డి జి పి రాజేంద్ర నాథ్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రయాణికులకు టీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఆఫర్‌లు

**గ్రేటర్ హైదరాబాద్‌లో అందుబాటులోకి టి-6, ఎఫ్-24 టికెట్లు**

**మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం 'టి-6' టికెట్**

**రూ.50 చెల్లిస్తే ఆరు గంటల పాటు సిటీ బస్సుల్లో ప్రయాణం**

**కుటుంబసభ్యులు, స్నేహితుల సౌకర్యార్థం 'ఎఫ్-24' టికెట్**

**రూ.300 చెల్లిస్తే రోజంతా నలుగురు ప్రయాణించే వెసులుబాటు**

**రేపటి నుంచి అందుబాటులోకి టికెట్లు**

**పోస్టర్లను ఆవిష్కరించిన టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్**

**హైదరాబాద్**

గ్రేటర్ హైదరాబాద్‌లోని ప్రజలు, పర్యాటకులకు మరింత చేరువ అయ్యేందుకు రెండు స్పెషల్ ఆఫర్లను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) ప్రకటించింది. ప్రయాణికుల ఆర్థిక భారం తగ్గించేందుకు టి-24 టికెట్‌ను ఇప్పటికే అందజేస్తోన్న సంస్థ.. తాజాగా టి-6, ఫ్యామిలీ-24 పేరుతో కొత్త టికెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. హైదరాబాద్ లోని బస్ భవన్ లో గురువారం టి-6, ఫ్యామిలీ-24 టికెట్ల పోస్టర్లను టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు ఆవిష్కరించారు. ఈ టికెట్లు శుక్రవారం నుంచి బస్ కండక్టర్ల వద్ద అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. మహిళలు, సీనియర్ సిటిజన్ల సౌకర్యార్థం టి-6 టికెట్‌ను సంస్థ అందుబాటులోకి తీసుకువచ్చింది. దీనిని రూ.50 చెల్లించి గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సిటి ఆర్డినరీ, మెట్రో బస్సుల్లో ఆరు గంటల పాటు వారు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించవచ్చు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు మాత్రమే టి-6 టికెట్ చెల్లుబాటు అవుతుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ టికెట్‌ను బస్సుల్లో కండక్టర్‌లు ఇస్తారు. మధ్యాహ్నం 2 గంటల తర్వాత టి-6 టికెట్లను మంజూరు చేయరు. 60 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు టి-6 టికెట్ వర్తిస్తుంది. టికెట్ తీసుకునే సమయంలో వయసు ధ్రువీకరణ కోసం వారు ఆధార్ కార్డు చూపించాల్సి ఉంటుంది.వారంతాలు, సెలవు దినాల్లో కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి ప్రయాణించేందుకు వీలుగా ఫ్యామిలీ-24 టికెట్‌ను సంస్థ అందుబాటులోకి తెచ్చింది. ఈ టికెట్‌కు రూ.300 చెల్లిస్తే.. నలుగురు రోజంతా సిటీ ఆర్డినరీ, మెట్రో బస్సుల్లో ప్రయాణించవచ్చు. ఐదేళ్ల లోపు చిన్నారులకు ప్రయాణం ఉచితం కాగా.. అంతకు పైబడిన వారు ఫ్యామిలీ-24 టికెట్ తీసుకోవచ్చు. శని, ఆదివారాలతో పాటు సెలవు దినాల్లో మాత్రమే ఈ ఆఫర్ ప్రయాణికులకు అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తిరిగే బస్సుల్లో టి-24 టికెట్‌ను సంస్థ అందజేస్తోంది. 24 గంటల పాటు ఆ టికెట్ చెల్లుబాటు అవుతుంది. ఆ టికెట్ ధర పెద్దలకు రూ.100, పిల్లలకు రూ.60గా ఉంది. "గ్రేటర్ హైదరాబాద్‌లో తీసుకువచ్చిన టి-24 టికెట్‌కు ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి వరకు 33.38 కోట్ల మంది ప్రయాణికులు టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారు. వారిలో 55.50 లక్షల మంది టీ-24 టికెట్లను కొనుగోలు చేశారు. ప్రస్తుతం ప్రతి రోజు సగటున 25 వేల వరకు ఆ టికెట్లు అమ్ముడవుతున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ ప్రయాణికులకు, పర్యాటకులకు మరింత చేరువ అయ్యేందుకు టి-6, ఫ్యామిలీ-24 టికెట్లను టీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్రకటించింది. మహిళలు, సీనియర్ సిటిజన్స్, కుటుంబ సభ్యులు, స్నేహితులు ఈ టికెట్లను వినియోగించుకోవాలి. టి-24 టికెట్ అయితే.. నలుగురు రూ.400 చెల్లించాల్సి ఉంటుంది. ఫ్యామిలీ-24తో ముగ్గురికి రూ.300 చెల్లించి నలుగురు ప్రయాణం చేయవచ్చు." అని టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ గారు తెలిపారు. టి-24 టికెట్ మాదిరిగానే వాటిని ఆదరించాలని ప్రజలను కోరారు. ప్రయాణికులకు ఆర్థిక భారాన్ని తగ్గించడం కోసమే టి-6, ఫ్యామిలీ-24 టికెట్లను అందుబాటులోకి తీసుకువచ్చామని స్పష్టం చేశారు. ఈ టికెట్ల ద్వారా తక్కువ చార్జీలతోనే హైదరాబాద్ నగరంలో ప్రయాణించవచ్చని గుర్తు చేశారు. టికెట్లకు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033ను సంప్రదించాలని సూచించారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్(సీవోవో) డాక్టర్ వి.రవిందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ)లు పీవీ ముని శేఖర్, వినోద్ కుమార్, వెంకటేశ్వర్లు, సీపీఎం కృష్ణ కాంత్, సీటీఎం జీవన్ ప్రసాద్, సీఎంఈ రఘునాథరావు, సీఈఐటీ రాజశేఖర్, సీటీఎం (ఎం అండ్ సీ) విజయ్ కుమార్, సీఎఫ్ఎం విజయ పుష్ప, హైదరాబాద్, సికింద్రాబాద్ ఆర్ఎంలు వరప్రసాద్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలి

**మర్కజ్ ఇంతేజామియా కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ అధ్యక్షుడు ఖుతుబోద్దిన్ పాషా**

**మెట్ పల్లి:**

పట్టణంలోని హిందూ,ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని మర్కజ్ ఇంతేజామియా కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు ఖుతుబొద్దిన్ పాషా అధికారులను కోరారు. గురువారం పట్టణంలోని పలు స్మశాన వాటికలను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో స్మశాన వాటికల అబివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిందని అధికారుల నిర్లక్ష్యంతో స్మశాన వాటికలలో అభివృద్ధి పనులు జరగలేవన్నారు. స్మశాన వాటికల అభివృద్ధిలో భాగంగా ప్రత్యేక స్నానాల గదులు, హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రత్యేక స్లాబ్ నిర్మాణం, అన్ని స్మశాన వాటికలలో విద్యుత్ దీపాలు, నీటి వసతి కల్పించాల్సి ఉన్న ఇప్పటి వరకు ఆ పనులు పూర్తికాలేవని దీంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల పట్టణ ప్రగతి నిధులు వృధా అవుతున్నాయని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి అన్ని మతాల స్మశాన వాటికలలో అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మర్కజ్ ఇంతేజామియా కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ నాయకులు మహమ్మద్ షకీల్, షేక్ సాదక్ హుస్సేన్, సమియోద్దీన్, అబ్దుల్ నయిమ్, మహమ్మద్ ముకీమ్, ఉస్మాన్, అబుతలహ, మహమ్మద్ అమెర్ ,సాజీద్ ,మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## కవిత దీక్షకు 16 పార్టీల మద్దతు

**న్యూఢిల్లీ:**

ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ నేత ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 11న ఈడీ ముందు ఆమె హాజరుకాబోతున్నారు. మరోవైపు రేపు జంతర్ మంతర్ వేదికగా మహిళా బిల్లును తీసుకురావాలని డిమాండ్ చేస్తూ..కవిత దీక్ష చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆమెకు దేశవ్యాప్తంగా ప్రతిపక్షాలు మద్దతు తెలుపుతున్నాయి. రేపు జరగబోయే దీక్షకు 16 పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరుకాబోతున్నారు. 29 రాష్ట్రాల నుంచి మహిళా హక్కుల కోసం పోరాడే సంఘాలు, నేతలు ఈ దీక్షలో పాల్గొననున్నారు.ఇప్పటికే కవిత దీక్షకు పలు పార్టీల నేతలు మద్దతు ప్రకటించారు. దీక్షకు సంఘీభావంగా బీఆర్ఎస్, నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, ఆకలిదళ్, టీఎంసీ, జేడీయూ, ఆర్జేడీ, సమాజ్ వాదీ పార్టీ, సీపీఐ, సిపిఎం, డీఎంకే, ఎన్సీపీ, శివసేన ఉద్ధవ్ ఠాక్రే, ఆప్, ఆర్ఎల్డి, జేఎమ్ఎమ్ పార్టీల నుంచి ప్రతినిధులు పాల్గొననున్నారు. వీరితో పాటు స్వతంత్ర రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్ కూడా హాజరుకానున్నారు. జంతర్ మంతర్ వేదికగా విపక్షాలు బలపదర్శన చేయనున్నాయి."భారత్ జాగృతి" ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేయనున్నారు కవిత. మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి, ఆమోదించాలనే డిమాండ్ తో నిరాహార దీక్ష చేయనున్నారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీతారాం ఏచూరి, ఉద్ధవ్ ఠాక్రే వర్గం ఎంపీ ప్రియాంకా చతుర్వేది హాజరుకానున్నారు. ముగింపు కార్యక్రమానికి సీపీఐ ప్రధాన కార్యదర్శి రాజా, తృణమూల్ కాంగ్రెస్ నేత సుస్మిత దేవ్, జేడీయూ నేత త్యాగి హాజరుకానున్నారు. నిరాహార దీక్షకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్సీ కవిత పర్యవేక్షిస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ రోజు మధ్యాహ్నం 1 గంటకు మీడియా సమావేశంలో మాట్లాడనున్నారు. దీని తర్వాత జంతర్ మంతర్ వద్ద దీక్షాస్థలిని పరిశీలిస్తారు, ఆ తరువాత సిపిఎమ్ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరితో మర్యాదపూర్వకంగా భేటీ కానున్నారు.

## టిడిపి నాయకుడి మృతికి సంతాపం



**చాగలమర్రి**

చాగలమర్రి పట్టణం నాగులకట్ట వీధికి చెందిన టిడిపి నాయకుడు కార్పెంటర్ హుసేన్మియ్య(67) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ చాగలమర్రి చేరుకొని మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.మృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసారు.కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్బాష,టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు,నంద్యాల పార్లమెంటరీ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు, జెట్టి నాగరాజు, ఆలంసాగారి ఖలీల్, షాభా, అమీర్, భాష, నాగూర్, బషీర్, గఫార్, అజీం, ఇర్షాద్, టైలర్ మదార్సా, హుసేన్పీరా, నూర్బాష (యుద్ధాని), ఓబులేసు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మిగనూరు పట్టణంలో దేవలయలు చర్చిలు మసీదుల భూములు కజ్జాలు




**బిజెపి ఇన్చార్జి ఆర్.మురహరి రెడ్డి**

ఎమ్మిగనూరు పట్టణంలో మార్చి 9. గురువారం ఎమ్మిగనూరు. ఆర్ మురహరి రెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు స్థానిక మున్సిపాలిటీ అధికారులు అధికార పార్టీ నేతలతో చేతులు కలిపి స్థానిక దేవాలయాల మసీదులు చర్చిలకు సంబంధించిన అధికారుల అండదండలతో మున్సిపాలిటీ అధికారులు కబ్జాలకు పాల్పడుతున్నారని గత తీ3 మూడు సంవత్సరాల నుండి అన్ని మతాలకు సంబంధించిన భూములను. గుడికి చందాలని పేరుతో దౌర్జనాలకు పాల్పడుతున్నారని అలాగే చిరు వ్యాపారులు దగ్గర దౌర్జన్యంగా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆర్. మురహరి రెడ్డి. పేర్కొన్నారు ఇది ఇలాగే కొనసాగితే దేవుడుకి సంబంధించిన భూములను మన ముందే మాయమైపోతున్నాయి అని అన్నారు అందుకోసం అందరూ కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా చేయి చేయి కలిపి ఆ దేవుడి భూములను కాపాడుకుందామని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజా తపన
prajathapana.com
News that matters

# తెరపైకి ఆత్మగౌరవ నినాదం

**హైదరాబాద్:**

భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎన్‌ఫోర్స్ మెంట్ డైరక్టరేట్ నోటీసులు జారీ చేయడం తెలంగాణలో రాజకీయంగా దుమారం రేపుతోంది. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఈ అంశాన్ని తెలంగాణ ఆత్మగౌరవంపై దాడిగా అభివర్ణిస్తున్నారు. మహిళా దినోత్సవం రోజున ఇలా .. మహిళా రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న కవితపై కుట్ర పూరితంగా నోటీసులు జారీ చేయడం కరెక్ట్ కాదని బీఆర్ఎస్ నేతలంటున్నారు. అయితే తెలంగాణ ఆత్మగౌరవం ఒక్క కవితకేనా అని బీజేపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎదుర్కోలేకనే ఎమ్మెల్సీ కవిత పై కక్షపూరిత కేసులు నమోదు చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు జారీ చేయడం విద్వేషపూరిత రాజకీయాలకు పరాకాష్ట అని మంత్రి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. దర్యాప్తు సంస్థలను బీజేపీ భ్రష్టు పట్టించి, వాటి విశ్వసనీయతను దెబ్బతీసిందని మండిపడ్డారు. ఈడీ, సీబీఐ, ఐటీ నోటీసులు, కేసులు అంటే ప్రజలు నవ్వుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్ర విధానాలను ప్రశ్నించిన వారిపై కేసులతో లొంగదీసుకోవాలని చూస్తున్నారని మరో మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. కేంద్రం ఎన్ని బెదిరింపులకు పాల్పడినా భయపడం.. మరింతగా పోరాడుతామని సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. మోదీ దురాగతాలను బయట పెడుతున్న ముంఖ్యమంత్రి కేసీఆర్‌పై కుట్రలో భాగమే కవితకు నోటీసులని మరో మంత్రి జగదీష్ రెడ్డి విమర్శించారు. అణచివేత ధోరణితోనే దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుని ప్రతిపక్షాలను భయపెట్టాలని కేంద్ర ప్రభుత్వం చూస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మోదీ దుర్మార్గాలకు రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవిత ప్రమేయం ఉందని ఈడీ చెప్పడంతో దేశం ముందు తెలంగాణ సిగ్గుతో తలవంచుతోందని ఎంపీ అర్వింద్ మండిపడ్డారు. 2014 నుంచి 2018 వరకు కేసీఆర్ కేబినెట్ లో ఒక్క మహిళ కూడా లేదన్నారు. దీనికి కవిత ఆధిపత్య ధోరణే కారణమన్నారు. 2019 ఎన్నికల్లో కవిత ఓడిపోయిన తర్వాత నెపోటిజం కోటాలో ఎమ్మెల్సీ అయిన కవిత లిక్కర్ స్కాంలో కీలక కుట్రదారుగా ఉన్నారన్నారన్నారు. లిక్కర్ దందా చేసింది మీరు.. అక్రమంగా కోట్లు సంపాదించింది మీరు.. దాన్ని వదిలేసి కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పార్టీలపై విమర్శలు చేయటం ఏంటని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. తప్పు చేయకపోతే ఫోన్లు ఎందుకు పగలగొట్టారని ప్రశ్నించారు లిక్కర్ స్కాంలో కవితతోపాటు అందరికీ నోటీసులు ఇచ్చారని.. ఆమెకు ప్రత్యేకంగా ఏమీ ఇవ్వలేదన్నారు బీజేపీ మహిళా నేత డీకే అరుణ. దీన్ని కక్ష సాధింపుగా బీఆర్ఎస్ రాజకీయం చేస్తుందని.. తెలంగాణ ఆత్మగౌరవం అంటే కవిత ఒక్కరే కాదని.. తెలంగాణ సమాజం అని వ్యాఖ్యానించారు డీకే అరుణ. మహిళలపై కేంద్రానికి చిత్తశుద్ధి ఉందని.. ఈడీ విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఇటు బీఆర్ఎస్.. అటు బీజేపీ నేతలు కవితకు ఈడీ నోటీసులపై ఎవరి వాదన వారు వినిపిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి ఈ విషయంలో తెలంగాణ సెంటిమెంట్ అస్త్రాన్ని ఉపయోగించుకుంటోంది. దీనిపై బీజేపీ కౌంటర్ ఇస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ నోటీసులు జారీ చేసింది కానీ.. ఇప్పటి వరకూ ఆమె పేరును ఇంకా నిందితురాలిగా చేర్చలేదు. కానీ ప్రతీ రిమాండ్ రిపోర్ట్, చార్జిషీటులో కవిత పేరును ప్రస్తావిస్తున్నారు. ఇప్పుడు నోటీసులు కూడా జారీ చేయడంతో రాజకీయంగా దుమారం రేపుతోంది. ఇప్పటికే ఈ కేసులో ఆప్ కీలక నేత సిసోడియాను అరెస్ట్ చేశారు.

# ఫేక్ ట్రోలింగ్ కు దిగజారిన జగన్

## వంగలపూడి అనిత



**విశాఖపట్నం**

జగన్ ఫేక్ సీఎం అన్నది అందరికీ తెల్సిందే. మహిళా దినోత్సవం సందర్భంగా నాపై జగన్ ఫేక్ ట్రోలింగ్ కి దిగజారాడని టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. నేను మాట్లాడిన మాటలను ఎడిట్ చేయడం దారుణం. ఇలా చేసిన వాడిని కన్న తల్లి కూడా సిగ్గుపడుద్దని అన్నారు. చేయించిన వాడు ఇంకా సిగ్గు పడాలి. జగన్ సీఎం అవ్వడని తెలిసి ఇలా ఎడిట్ చేసి సునకానందం పొందుతున్నాడు. ఇది చేసింది ప్రదీప్ అని తెలిసింది. అరేయ్ నీ కన్న తల్లిదండ్రులు ఎవరో చెప్పుకోలేని దౌర్భాగ్య పరిస్థితిలో వున్నావు. సోషల్ మీడియా పనికిమాలిన వాళ్ళ సంగతి సరే. మరి గొప్పగా చెప్పుకునే సాక్షి టీవీకి బుద్ధి ఏమయ్యిందని ఆమె అన్నారు.

నారాసుర రక్త చరిత్ర అని రాసిన నా గురించి రాయడం తప్పులేదు.నాపై పనికి మాలిన ట్రోలింగ్ చేసిన ఎదవులు నాకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారు. అక్కడితో ఆగకుండా టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేరుతో ఓ ఫేక్ షోకాజ్ లెటర్ రిలీజ్ చేశారు. జగన్ బ్యాచ్ 5 రూపాయలకు ఆశపడి ఫేక్ బ్రతుకులు బతుకుతున్నారు. బురదలో బ్రతికే బ్రతుకులు వైసీపీ ఫేక్ బ్యాచ్ వి. టీడీపీ తెలుగు మహిళ అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఓ దళిత మహిళకు టీడీపీ ఇచ్చిన గౌరవం ఇదని అన్నారు.

సాక్షి పైనా, ఫేక్ బ్యాచ్ పైనా పోలీసులకు ఫిర్యాదు చేస్తా. అట్రాసిటీ కేసు పెడతా. మిగతా వారి మాదిరిగా వదలను. మీ నాయకుడు నత్తి పకోడీ గాడిపై మీ టేలెంట్ చూపించండి. మీ ఇళ్ళకొచ్చి చీపురుతో చితకబాదుతానని హెచ్చరించారు.

# ఒక భర్త..ఇద్దరు భార్యలు

**భద్రాద్రి కొత్తగూడెం**

మనం సినిమాల్లో ఇద్దరు హీరోయిన్లు ఒకే హీరో ను ప్రేమించడం చుసే ఉంటాం. కథ అటు తిరిగి ఇటు తిరిగి చివరకు ఇద్దరిని పెళ్లి చేసుకుంటాడు హీరో. కానీ నిజ జీవితంలో ఇద్దరి భామల హీరో అయ్యాడు సత్తిబాబు. ఒకే ముహూర్తానికి స్వప్న కుమారి , సునీత కు తాళి కట్టాడు సత్తిబాబు.

జిల్లాలోని చర్ల మండలం ఎర్ర బోరు గ్రామనికి చెందిన మడివి.ముత్తయ్య కుమారుడు సత్తిబాబు ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు యువతులను పెళ్లి చేసుకుంటున్నాడు.

దీనికి సంబధించిన పెళ్లి శుభలేఖ ఇప్పుడు భద్రాచలం లో వైరల్ గా మారింది. భద్రాచలం డివిజన్లోని చర్ల మండలానికి చెందిన సత్తిబాబు, స్వప్నకుమారి, సునీత లు చదువుకునే రోజుల నుంచి స్నేహితులు. స్వప్న ది దోసిళ్ళపల్లి గ్రామం , సునీత ది చెందిన కుర్ణపల్లి గ్రామం. యర్రబోరు కు చెందిన సత్తిబాబు ఇద్దరితో ప్రేమలో పడ్డాడు. తరువాత విషయం తెలుసుకున్న స్వప్న, సునీతలు సత్తిబాబుతో కూర్చుని మాట్లాడి ఓ అంగీకారానికి వచ్చారు. గిరిజన కుటుంబానికి చెందిన వీరు వారి తల్లిదండ్రులకు నచ్చజెప్పి వారు కూడా అంగీకారం తో పెళ్లికి సిద్దమయ్యారు. గురువారం ఉదయం7 గంటలకు లకు సత్తిబాబుకు, స్వప్న కుమారి, సునీతలతో వివాహం జరిపించేందుకు ఒక వరుడు, ఇద్దరు వధువుల తల్లిదండ్రులు అంగీకారాలతో వివాహం చేయడానికి నిశ్చయించారు. ముహూర్తం సమయంలో వరుడు ముందు ఎవరికి తాళి కడతారనేదానిపై చర్చ కొనసాగింది. ఈ వివాహం చూసేందుకు ఆహ్వానం లేనప్పటికీ వెళ్ళేందుకు అనేక మంది సిద్ధమయ్యారు.

# వణికిస్తున్న ఫ్లూ జ్వరాలు

**ఖమ్మం:**



ఖమ్మం జిల్లాలో పలు మండలాలు గ్రామాన్ని ఫ్లూజ్వరాలు వణికిస్తున్నాయి. గత వారం రోజులుగా ఈగ్రామంలో దగ్గు, గొంతు నొప్పి, జలుబుతో కూడిన జ్వరాలు వేధిస్తున్నాయి. ఇప్పటివరకు 300మందికి పైగా ఇటువంటి లక్షణాలతో అల్లాడుతున్నారు. ప్రతి ఇంటి తలుపును ఫ్లూ జ్వరం తట్టడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈలక్షణాలతో రాత్రి వేళల్లో అనారోగ్యానికి గురైన వారికి కంటి మీద కునుకు లేకుండా పోతున్నది. శ్వాస సంబంధించిన సమస్యలు ఏర్పడుతున్నాయి. ఇంత జరుగుతున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులల్లో కనీస చలనం కరువైందనే విమర్శలు వస్తున్నాయి. గ్రామంలో అత్యధికంగా జ్వర పీడితులు ఉన్నా.. ఆశా వర్కర్లు వైద్యాధికారులకు సమాచారం పూర్తిస్థాయిలో అందించడం లేదనే ఆగ్రహం వ్యక్తం అవుతున్నది. మరోవైపు బాధితులు గొల్లపూడితో పాటు వైరాలోని ప్రైవేట్ ఆసుపత్రిల్లో ప్రాథమిక చికిత్స చేయించుకుంటున్నట్లు తెలుస్తున్నది. దగ్గు, గొంతు నొప్పి, జలుబుతో కూడిన ఫ్లూ జరాలు వైరా మండలంలోని వల్లాపురం గ్రామాన్ని వణికిస్తున్నాయి. గత వారం రోజులుగా ఈ గ్రామంలో జ్వర పీడితుల సంఖ్య తీవ్ర స్థాయిలో పెరిగిపోతున్నది. ఇప్పటివరకు ఈ గ్రామంలో300 మందికి పైగా ఫ్లూ జ్వరాలతో అల్లాడుతున్నారు. ప్రతి ఇంటి తలుపును ఫ్లూ జ్వరం తట్టడంతో గ్రామస్తులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఈ గ్రామంలో సుమారు 350 కుటుంబాలు నివసిస్తున్నాయి. అయితే కొన్ని కుటుంబం మినహా మిగిలిన కుటుంబాలను ఫ్లూ జ్వరం వేధిస్తోంది. దగ్గు, జలుబు, గొంతు నొప్పితో జ్వరం రావడంతో ప్రజలు తీవ్ర ఆనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ లక్షణాలతో రాత్రి వేళల్లో అనారోగ్యానికి గురైన వారికి కంటి మీద కునుకు లేకుండా పోతున్నది. ఈ జ్వరంతో గ్రామస్తులకు శ్వాస సంబంధించిన సమస్యలు ఏర్పడుతున్నాయి.ఫ్లూ జ్వరం వచ్చి శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న గ్రామానికి చెందిన ఇద్దరిని ఇటీవల ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వల్లాపురాన్ని ఫ్లూ జ్వరం దాడి చేసినంత పని చేస్తున్నా వైద్య ఆరోగ్యశాఖ అధికారులుల్లో కనీస చలనం కరువైంది. గ్రామంలో అత్యధికంగా జ్వర పీడితులు ఉన్నా... ఆశా వర్కర్లు వైద్యాధికారులకు సమాచారం పూర్తిస్థాయిలో అందించడం లేదనే విమర్శలు ఉన్నాయి. జ్వరాల బారిన పడినవారు తమంత తాముగా గొల్లపూడితో పాటు వైరాలోని ప్రైవేట్ ఆసుపత్రిల్లో ప్రాథమిక చికిత్స చేయించుకుని తమ ఇళ్లకు వెళ్లి బెడ్ రెస్ట్ లో ఉంటున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి వల్లాపురంలో జ్వర బాధితుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.వైరా మండలంలోని వల్లాపురం గ్రామంలో ఫ్లూ జ్వరాలను నియంత్రించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాలతిని ఆదేశించారు. "వల్లాపురాన్ని వణికిస్తున్న ఫ్లూ జ్వరాలు" అనే గంట వ్యవధి గడవకముందే కలెక్టర్ వీపీ గౌతమ్ స్పందించారు. వెంటనే జిల్లా వైద్యాధికారి మాలతీని వల్లాపురంలో ఫ్లూ జ్వరాలను అరికట్టేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే జిల్లా వైద్యాధికారిణి మాలతి దిశ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జితో ఫోన్లో మాట్లాడి జ్వరాలకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించారు. వల్లాపురం గ్రామంలో తమ వైద్య బృందం పర్యటిస్తుందని మాలతి స్పష్టం చేశారు. సమస్య తెలిసిన గంటలోపే స్వయానా కలెక్టర్ రాత్రి సమయంలో స్పందించి, జ్వరాలను అరికట్టేలా డీఎంహెచ్‌ఓకు ఆదేశాలు జారీ చేయడంతో విధుల పట్ల ఆయనకున్న ప్రత్యేక శ్రద్ధ మరోసారి స్పష్టమైంది.

# తపాల భీమా..మీ కుటుంబానికి ధీమా...

**కరీంనగర్:**

ప్రతి కుటుంబానికి దీమా, భరోసా కల్పించాలనే సంకల్పంతో తక్కువ ప్రీమియంతో అత్యధిక బోనస్ తో భారత తపాల శాఖ 140 ఏళ్ల కిందటే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ రూపకల్పన చేసింది. అయితే, తొలుత కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పరిమితం చేసిన తపాలా శాఖ ఇన్సూరెన్స్ ఇప్పుడు సామాన్య ప్రజలు, ప్రైవేట్ ఉద్యోగులు, ఇంజనీరింగ్ పట్టబద్రులు, పాలిటెక్నిక్ డిప్లొమా హోల్డర్స్, పట్టభద్రులకు కూడా అందిస్తోంది. 19 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వరకు తపాల బీమాకు అర్హులు కాగా, లక్ష నుంచి 50లక్షల వరకు ఇన్సూరెన్స్ చేసుకునే అవకాశంతో పాటు మధ్యలో లోన్ తీసుకునే వెసలుబాటు కూడా కల్పించింది. ఇప్పటికే ప్రతి ఇంటిలో ఎదో ఒక పోస్టల్ స్కీమ్ ఉండాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్న తపాల శాఖ ఎదేనీ అనుకోని ఘటన జరిగి కుటుంబం చిన్నాభిన్నం కాకుండా ఉండాలనే సంకల్పంతో ఇన్సూరెన్స్ పథకాన్ని కూడా ప్రజలందరికీ వర్తింపజేసేందుకు నడుంబింగించింది. ఈ మేరకు రాష్ట్ర తపాల శాఖ ఈ నెలాఖరు వరకు ఊరూరా మేళాలు నిర్వహించాలని ఆదేశించిన దరిమిలా కరీంనగర్ డివిజన్ వ్యాప్తంగా తపాల బీమా మేళాల నిర్వహణకు గురువారం నుంచి శ్రీకారం చుట్టారు. ఈ నెలాఖరు వరకు ఈ మేళాల నిర్వహణ కొనసాగుతుందని, మీ కుటుంబాన్ని దీమాగా ఉంచేందుకు ఉపయోగపడే తపాల బీమాను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వై.వెంకటేశ్వర్లు కోరారు. మరిన్ని వివరాల కోసం మీ దగ్గరలోని పోస్టాఫీసులలో సంప్రదించాలని సూచించారు.

# భాగ్యనగరంలో... బెంగాల్ తరహా ప్లాన్

**హైదరాబాద్:**

సుమారు రెండేళ్ల కింద జరిగిన పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణముల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఘన విజయం సాధించిన తర్వాత 'మన దగ్గర మమతా బెనర్జీ లేదు అందుకే ఓడిపోయాం' అని బీజేపీ జాతీయ నాయకత్వం లోలోపలే మథనపడడటమే కాకుండా మీడియా సమావేశాల్లో కూడా ఆ విషయాన్ని పరోక్షంగా అంగీకరించా. నిజమే, బెంగాల్‌లో వారి దగ్గర మమతా లేదు.. తెలంగాణలో వారికి కేసీఆర్‌కు సరితూగే నాయకుడు లేరు. బెంగాల్ ఫలితాల నుండి బీజేపీ జాతీయ నాయకత్వం గుణపాఠం నేర్చుకోలే. అచ్చంగా బెంగాల్ లో చేసిన తప్పులనే తెలంగాణలోనూ చేస్తూ తెలంగాణలో అధికారంలోకి వచ్చేస్తామని పగటి కలలు కంటోంది.కేసీఆర్‌కి సరితూగే నాయకుడు తెలంగాణ బీజేపీలో ఒక్కరంటే ఒక్కరు కూడా లేరు. కేసీఆర్‌ని పక్కనపెడితే కనీసం కేసీఆర్ తనయుడు కేటీఆర్‌కి మ్యాచ్ అయ్యే పొలిటికల్ ఫిగర్ కూడా బీజేపీ సహా కాంగ్రెస్ పార్టీలోనూ కనపడటం లేదు. ఫలితంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నట్లు సంకేతాలు కనపడుతున్నాయి.పీపుల్స్ పల్స్ సంస్థ క్షేత్ర స్థాయిలో వివిధ అంశాలపై నిర్వహిస్తున్న వివిధ సర్వేల ప్రకారం... తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీకి 60 నుంచి 70 సీట్లు, బీజేపీకి 20 నుంచి 25, కాంగ్రెస్ కి 15 నుంచి 20 సీట్లు, ఎంఐఎం కి 7 నుంచి 8 సీట్లు వచ్చే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా కనబడుతోంది. వివిధ పార్టీల మధ్య ఓట్ల చీలిక, కమ్యూనిస్టులతో జట్టు కట్టడం వంటి అంశాలు కలగలిసి బీఆర్ఎస్ సీట్ల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం కూడా ఉంది. వైఎస్సార్ టీపీ, టీడీపీ, బీఎస్పీ, టీజేఎస్ పార్టీలు కలిసి మొత్తం ఓట్లలో 5 శాతం ఓట్లని తమ ఖాతాలో వేసుకుంటాయి. ఎం.ఐ.ఎం., కమ్యూనిస్టు పార్టీలు కలిసి 10 శాతం ఓటు బ్యాంకును కొల్లగొడతాయి. బీజేపీ, కాంగ్రెస్ 35 నుంచి 40 శాతం ఓట్లు పంచుకుంటాయి. ఈ చీలిక వల్ల బీఆర్ఎస్ లాభపడుతుంది. కారణం ఆ పార్టీకి పీపుల్స్‌పల్స్ రీసెర్చ్‌సంస్థ నిర్వహిస్తున్న వివిధ సర్వేల ప్రకారం 35-40 శాతం ఉన్న ఓటు బ్యాంక్ చెక్కు చెదరకుండా అలాగే ఉంది. కేవలం ప్రతిపక్షాల ఓట్లనే కాంగ్రెస్, బీజేపీలు పంచుకుంటాయి కాబట్టి, బీఆర్ఎస్ విజయం నల్లేరు మీద నడకే అవుతుంది.2014 లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 34.3 శాతం ఓట్లు సాధించి 63 సీట్లు గెలుపొందింది, 2018 లో 46.9 శాతం ఓట్లు సాధించి 88 సీట్లు గెలుపొందింది. 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 25 నుండి 29 శాతం ఓట్లు మాత్రమే పొందింది. తెలంగాణలో అధికారంలోకి రావాలని కలలు కంటున్న బీజేపీ 7 శాతం ఓట్లు మాత్రమే 2014, 2018 లో సాధించింది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో మాత్రం బీజేపీ దాదాపు 20 శాతం ఓట్లు సాధించి 4 పార్లమెంటు సీట్లు గెలుపొందింది. పీపుల్స్‌పల్స్ రీసెర్చ్ సంస్థ క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న వివిధ సర్వేల ప్రకారం అధికార బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణలో 40 శాతం ఓట్లకు తగ్గకుండా వచ్చే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా కనబడుతోంది. వివిధ పార్టీలకు వచ్చే ఓట్ల శాతాన్ని పరిశీలిస్తే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అన్నీ పార్టీలకన్నా ముందంజలో ఉంది. రెండవ స్థానంలో బీజేపీ, మూడవ స్థానంలో కాంగ్రెస్ పార్టీలు ఉన్నాయి. మొదటి స్థానానికి, రెండవ స్థానానికి కూడా దాదాపు 30-35 సీట్లు వ్యత్యాసం ఉన్నట్లు స్పష్టమౌతోంది.పశ్చిమబెంగాల్, తెలంగాణలకు సాంస్కృతికంగా, చారిత్రకంగా కొన్ని ప్రత్యేకమైన పోలికలు ఉన్నాయి. బెంగాల్‌లో కమ్యూనిస్టులు, నక్సలైట్ల ప్రభావం ఉన్నట్టే తెలంగాణలోనూ ఉంది. బెంగాల్‌కు ప్రత్యేకమైన వేష భాషలు ఉన్నట్లుగానే తెలంగాణకూ ఉన్నాయి.

# ఎమ్మెల్యే దాసరికి పాలాభిషేకం

**పెద్దపల్లి**



పెద్దపల్లి నియోజక వర్గంలోని చివరి భూములకు ఎస్సారెస్పీ కాల్వ నీళ్ళు రావడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఓదెల మండలంలోని గుంపుల గ్రామ చివరి భూములకు కాల్వ నీరు రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని డి86 కెనాల్ వద్ద ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాగా ఉపసర్పంచ్, మండల బీఆర్ఎస్ యూత్ నాయకుడు గట్టు మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువ నీరు వారాబంది పద్ధతిలో సరఫరా జరగడంతో కాలువ నీరందక పంటలు ఎండిపోతున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అధికారులతో మాట్లాడి 15 రోజులపాటు నిరంతర నీటి సరఫరాకు ఒప్పించి నీటిని విడుదల చేశారన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఏ ఎమ్మెల్యే చేయని విధంగా దాసరి మనోహర్ రెడ్డి చేసిన కృషి వల్ల ఈ నెల 24 వరకు కాలువ నీళ్లు రానుండటంతో రైతుల పక్షాన ఆయన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలు చెబుతూ రైతాంగాన్ని మోసం చేస్తున్నారని పెద్దపల్లి ప్రజల శ్రేయస్సు కోసం రైతుల పంట పొలాలు ఎండకుండా చూసిన దాసరి మనోహర్ రెడ్డిని మూడోసారిగా ముచ్చటగా పెద్దపల్లి ఎమ్మెల్యేగా గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సదా రెడ్డి రాజుల కిషన్, యూత్ అధ్యక్షుడు బొమ్మక నరేష్, వార్డు సభ్యులు మరి కుమార్, గాధం శీను, చందర్రావు, సాగర్ల లింగన్న, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తపన
prajathapana.com

# మూడో కన్ను సినిమా షూటింగ్ పూర్తి !





సెవెన్ స్టార్ క్రియేషన్స్ మరియు ఆడియన్స్ పల్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ ద్వారా సునీత రాజేందర్, ప్లాన్ బి డైరెక్టర్ కె.వి రాజమహి నిర్మిస్తున్న చిత్రం మూడో కన్ను. అమెరికాలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ ఆంథాలజీ చిత్రానికి నలుగురు కొత్త దర్శకులయిన సూరత్ రాంబాబు, కె బ్రహ్మయ్య ఆచార్య, కృష్ణమోహన్, మావిటి సాయి సురేంద్రబాబు వీళ్ళని పరిచయం చేస్తున్నారు. నాలుగు కథలు, నలుగురు దర్శకులు, ఈ కథలో ప్రధాన పాత్ర పోషించిన సాయికుమార్ మాట్లాడుతూ : కొత్త కథతో వస్తున్న కొత్త వాళ్లను ఎంకరేజ్ చేయడానికి ఈ సినిమా చేస్తున్నానని, ఈ సినిమా చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని చెప్పారు.

ఈ చిత్రంలో మరో ప్రధాన పాత్ర చేస్తున్న శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ : కథ అత్యంత ఉత్కంఠ భరితంగా ఉంటుందని చెప్పారు.

అలాగే తెలుగు ఫిలిం దర్శకుల సంఘం అధ్యక్షుల కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ ఫస్ట్ టైం తెలుగు ఫిలిం చరిత్రలో మా యూనియన్ లో మెంబర్ షిప్ ఉన్న నలుగురు కొత్త దర్శకులను ఇంటర్ డ్యూస్ చేస్తున్న మా మెంబెర్ దర్శకుడు కె.వి రాజమహికి ధన్యవాదాలు. ఈ చిత్రంలో నేను కూడా భాగమైనందుకు ఆనందంగా ఉందని చెప్పారు. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించిన సూర్య, మహేష్ వడ్డి, నిరోష, కౌశిక్ రెడ్డి, ప్రదీప్ రుద్ర, దయానంద రెడ్డి, శశిధర్ కౌసరి, దేవి ప్రసాద్, మాధవి లత, చిత్రం శ్రీను, సత్య శ్రీ, మధు, దివ్య, వీర శంకర్, రూప, ఇంకా పలుగురు మాట్లాడుతూ ఈ చిత్రం అందరూ చూడదగిన సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ అని, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించబోతున్న కొత్త కాన్సెప్ట్ అని, కొత్త టాలెంట్ తో వస్తున్న ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకున్నారు.

అలాగే ఈ చిత్ర నిర్మాతలైన కె.వి రాజమహి మరియు సునీత రాజేందర్ లు మాట్లాడుతూ ఈ చిత్రంలో నటించిన సాయికుమార్, శ్రీనివాసరెడ్డి, కాశీ విశ్వనాథ్ మరియు ఇతర నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. డిఫరెంట్ కాన్సెప్ట్ తో వస్తున్న ఈ చిత్రాన్ని ఆదరించాలని వేడుకున్నారు. ఈ చిత్రానికి కథ కథనం మాటలు కె.వి రాజమహికి షూటింగ్ ఫినిష్ చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ లో ఉన్న ఈ చిత్రం ఏప్రిల్ లో రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు.








Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950